ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

మహబూబాబాద్

బుధవారం 30 ఏప్రిల్ 2025





స్లాట్ సొమ్ము మాటేంటి?

ఏళ్లుగడుస్తున్నా చేతికిరాని ధరణి రద్దు డబ్బులు

హనుమకొండ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : భూ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ స్థానంలో భూ భారతిని తీసుకువచ్చింది. సరే మరి గత ధరణిలో స్లాట్ బుక్ చేసుకొని చెల్లించిన డబ్బుల సంగతేమిటని దరఖాస్తుదారులు అడుగుతున్నారు. అసలు ఈ డబ్బులు వస్తాయో రావోనని ఆందోళన చెందుతున్నారు. భూ భారతి అమల్లోకి వచ్చిన తర్వాత ధరణి పోర్టల్ దాదాపు నిలిచిపోయింది. దీంతో ఇందులో చెల్లించిన డబ్బులు వాపస్ ఇచ్చే విషయంలో స్పష్టత లేక దరఖాస్తుదారులు అయోమయానికి గురవుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 12వేల మంది తమ భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ధరణిలో స్లాట్లు బుక్ చేసుకున్నారు. నిర్దేశిత రుసుం చెల్లించారు. ఒక్కో దరఖాస్తుదారుడు రూ.25వేల నుంచి రూ.50వేల వరకు చెల్లించిన ఉదంతాలున్నాయి. ఈ మొత్తం సుమారు రూ.30 కోట్ల వరకు ఉండవచ్చునని అంచనా. భూ సమస్యలు పరిష్కారం కాకచాలా మంది స్లాట్లను ఉపసంహరించుకున్నారు. వీరందరికీ ప్రభుత్వం డబ్బులను తిరిగి చెల్లించాలి. ఇప్పటి వరకు ఎవరికి డబ్బులు తిరిగి రాలేదు. జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతి అమలులోకి రానున్నది. ఈ క్రమంలో భూ భారతిపై అవగాహన కల్పించడానికి గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నారు.

రైతుల ప్రదక్షిణలు..

అన్నదాతలు వ్యవసాయ భూముల క్రయవిక్రయాలు, నాలా అనుమతులు, విరాసత్ కోసం పేర్ల మార్పిడి, ఇంటి రిజిస్ట్రేషన్లు తదితర వాటి కోసం ధరణిలో స్లాట్‌ను బుక్ చేసుకునేందుకు మీ సేవా కేంద్రాల్లో నిర్దేశిత ఫీజులు చెల్లించారు. ఒక్కో జిల్లాలో 2 వేలకు తగ్గకుండా వరంగల్, హనుమకొండ, జనగామ, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లిలో సుమారు 12 వేల మంది స్లాట్లు బుక్ చేసుకున్నప్పటికీ వివిధ కారణాలతో స్లాట్లను అధికారులు రద్దు చేయడమో, లేక బుక్ చేసుకున్న వారు కూడా ఆయా కారణాల వల్ల స్వయంగా రద్దు చేసుకున్నా చెల్లించిన సొమ్ములు తిరిగి వారి బ్యాంకు ఖాతాలో జమ కావాల్సి ఉంది. ధరణి అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు స్లాట్ సొమ్ములు తిరిగి రాలేదు. వాటి కోసం దరఖాస్తుదారులు రెవెన్యూ కార్యాలయాల చుట్టు కాళ్లరిగేలా తిరుగుతున్నారు. అధికారులు అదిగో వస్తాయి.. ఇదిగో వస్తాయి అని చెబుతున్నారే కానీ ఇప్పటి వరకు చెల్లింపులు జరగలేదు. అయితే ధరణిలో స్లాట్ బుక్ చేసుకొని రద్దయిన వారికి వారు చెల్లించిన సొమ్ముల విషయంలో ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. స్పష్టత ఇవ్వలేదు. అధికారులకు కూడా ఈ విషయంలో ఎలాంటి సమాచారం ఇప్పటి వరకు లేదు.

ఖాతాలో జమయ్యేది ఎప్పుడు?

స్లాట్ బుక్ చేసుకొని ఆ తర్వాత రద్దు చేసుకున్న వారికి ప్రభుత్వం నేరుగా వారి ఖాతాలోకి చలానా సొమ్ములు జమ చేస్తుందని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. స్లాట్ రుసుం ప్రభుత్వ ఖజానాలో జమవుతున్నాయి. తిరిగి అక్కడి నుంచి స్లాట్ రద్దు చేసుకున్న వారికి అందాల్సి ఉంటుందంటున్నారు. స్లాట్ రద్దయినా వెంటనే సొమ్ములు తిరిగి చెల్లించడం అనే విషయంలో రెవెన్యూశాఖకు సంబంధం లేదని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసి ఉంటుందని పేర్కొంటున్నారు.

నిలువు దోపిడీ

ఒక రకంగా ధరణి పోర్టల్‌తో ప్రజలు నిలువు దోపిడీకి గురయ్యారు. ఒక్కసారి ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకుంటే తప్పనిసరిగా ఆ కార్యకలాపం పూర్తి చేయాల్సిందే. ఏదైనా కారణంతో రీ షెడ్యూల్ చేసుకునే అవకాశం ఉంది. అయితే పూర్తిగా ఆ స్లాట్‌ను రద్దు చేసుకుంటే మాత్రం చెల్లించిన ఫీజు, స్టాంప్ డ్యూటీ ఎప్పుడు తిరిగి చెల్లింపు జరుగుతుందనే విషయంలో గ్యారెంటీ లేకుండా పోయింది. ధరణి పోర్టల్ ప్రారంభమైన తర్వాత 2021-22 సంవత్సరంలో రద్దు చేసుకున్న స్లాట్లకు సంబంధించి మాత్రమే సొమ్మును వాపస్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆ తర్వాత రద్దయిన స్లాట్లకు చెందిన రూ. వందల కోట్లు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది. బాధితులు టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే ఎప్పుడు చెల్లింపు జరుగుతుందో చెప్పలేమన్న సమాధానం వస్తోంది. రద్దయిన స్లాట్ల సొమ్మును తిరిగి

మిగతా 7వ పేజీలో..

కనిపించని వివరాలు..

దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ధరణిలో వాటి వివరాలు ఏవీ కనిపించవు. అది ఏ స్థాయిలో ఉందనేది చూపించదు. నేరుగా అధికారులను సంప్రదించినా ప్రయోజనం ఉండదు. స్లాట్ రద్దు చేసుకున్నవారు పూర్తి ఆధారాలతో కలెక్టర్ ఆఫీసులోని ధరణి సమన్వయకర్తను సంప్రదించాలి. వాటిని నిర్ధారించుకున్నాక కలెక్టర్ ఆమోదానికి పంపుతారు. కలెక్టర్ అనుమతితో నగదు చెల్లించేందుకు ఖజానా శాఖకు పంపుతారు. అక్కడ అన్నదాతలు దరఖాస్తులో చూపించిన బ్యాంకు ఖాతాలో జమకావాలి. కానీ ఇవేవి జరగడం లేదు. కలెక్టరేట్లలోనూ వీటి పరిశీలన నిలిచిపోయింది. అధికారుల నిర్లక్ష్యం వల్లనే తమకు డబ్బులు తిరిగి రావడం లేదని అన్నదాతలు వాపోతున్నారు.

- పోర్టల్‌లో ఇరుక్కుపోయిన రూ.30కోట్లు
- వాపస్ చేయడంపై కానరాని స్పష్టత
- ఉమ్మడి జిల్లాలో సుమారు 12వేల మంది ఎదురుచూపు
- భూభారతి అమలు నేపథ్యంలో దరఖాస్తుదారుల్లో అయోమయం

ప్రజలకు, ప్రభుత్వానికి

వారధిలా పనిచేస్తా

- ఉద్యమాల కోట మానుకోట గడ్డ
- ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతి చర్చలకు రావాలి
- ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్



మహబూబాబాద్‌లో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ దంపతులను గజమాలతో సత్కరిస్తున్న మాలమహానాడు, ప్రజా సంఘాల నాయకులు



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు, ప్రభుత్వానికి తాను వారధిలా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. అనేక ఉద్యమాలకు పెట్టని కోట మానుకోట గడ్డ అని, ఎమ్మెల్సీగా తాను బాధ్యతలు చేపట్టాక తొలిసారిగా ఈ ఉద్యమ గడ్డపై అడుగు పెట్టడం ఎంతో గర్వంగా ఉందన్నారు. మహబూబాబాద్‌లోని వీఆర్ఎన్ గార్డెన్స్‌లో గల ప్రజా గాయకుడు గద్దర్ ప్రాంగణంలో జాతీయ మాలమహానాడు(జేఎంఎం) ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ పరిరక్షణ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎంఎం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్యవక్తగా హాజరైన ఎమ్మెల్సీ దయాకర్ మాట్లాడుతూ.. ప్రజలతోనే నాయకులవుతారు తప్ప... పదవులతో కాలేరని అన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి పక్షాన పోరాడుతూ వారిని గెలిపించాలని, అలాంటి వారే నిజమైన నాయకులని చెప్పారు. రాష్ట్రంలో 52వేల మంది ఉద్యమకారులు ఉన్నారని, ప్రభుత్వం వారికోసం ప్రత్యేక కార్యాచరణ తయారు చేస్తుందని వివరించారు. ప్రజా గాయకుడు గద్దర్‌లేని లోటు తెలంగాణకు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్సీగా అయిన తర్వాత గద్దర్ ఉండి ఉంటే ఎంతో సంతోషపడే వారని చెప్పారు.

ఫూలే సామాజిక సూత్రమే మూలం..

మహనీయులు మహాత్మా జ్యోతిబా ఫూలే సామాజిక సూత్రమే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ రచనకు మూలమైందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. అంబేద్కర్ అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని రాజ్యాంగాన్ని రచించారని, అందుకే అన్ని పార్టీల గుండెల్లో ఆయన ఉన్నారని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా అమిత్‌షా ఎంపీ అయి హోం మంత్రి అయ్యారని గుర్తుచేశారు. రాజ్యాంగ ఫలాలతో ఉన్నత పదవులు చేపట్టిన ఆయన అంబేద్కర్‌ను అవమానపరుస్తున్నారని, దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు జరుగుతున్నాయని, దానిని అడ్డుకోవాలని సూచించారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి..

తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో కేంద్రం కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతి చర్చలకు ముందుకు రావాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. అమాయక ఆదివాసీ గూడాల నుంచి కేంద్ర బలగాలను వెనక్కి రప్పించాలన్నారు. ముస్లిలకు మద్దతు పలుకుతున్న కాంగ్రెస్ వాళ్లు దేశం విడిచి వెళ్లిపోవాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాట్లాడడంలో అర్థం లేదన్నారు. పాకిస్థాన్ నుంచి వలస వచ్చిన ఆర్యులకు వత్తాసు పాడొద్దని హితవు పలికారు. మహనీయులు అంబేద్కర్‌ను అవమానించిన హోం మంత్రి అమిత్‌షాపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఎందుకు కోపం లేదని ప్రశ్నించారు. పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ఈ సమయంలో పాకిస్థాన్ పట్ల సానుకూలంగా ఉండడం అది దేశ అస్థిత్వానికే ప్రమాదమని, పాకిస్థాన్‌ను ముక్కలు చేసైనా భారత్‌కు భరోసా ఇవ్వాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీ దయాకర్ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీజీవో రాష్ట్ర నాయకుడు హరికోట్ల రవి, జేఎంఎం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, అశోద భాస్కర్, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు సూర్నపు సోమయ్య, బి.అజయ్‌సారథిరెడ్డి, మైస శ్రీనివాస్, గుగ్గిళ్ల పీరయ్య, కొండ్ర ఎల్లయ్య, వట్టం ఉపేందర్, గుగులోతు కిషన్‌నాయక్, హరినాయక్, ఎమ్డీ.ఇక్బాల్, దార్ల శివరాజ్, గుగులోతు భీమా, సోమారపు వీరస్వామి, వడ్డెబోయిన శ్రీనివాస్, చుంచు శ్రీశైలం, పమ్మిరాజు, బోడ లక్ష్మణ్, నీరుటి సామెల్, రజియా, రాంమూర్తి, గుగులోతు వెంకట్, బలాష్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్

'భూ భారతి'తో భూ సమస్యల పరిష్కారం

ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్

దంతాలపల్లి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నూతనంగా తీసుకొస్తున్న భూ భారతి చట్టంతో రైతుల సమస్యలు సత్వరమే పరిష్కారం కానున్నాయని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని శ్రీబాలాజీ ఫంక్షన్ హాల్‌లో భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సులో తొలుత తెలంగాణ గీతం ఆలపించి పీపీటీ చదివి రైతులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాంచంద్రునాయక్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల కోసం భూ భారతి చట్టాన్ని తెచ్చి అన్ని భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతుల సంక్షేమానికి రైతు భరోసా, రైతుబంధు, రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్లు, డోర్నకల్ నియోజకవర్గంలో రూ.1కోటి 50 లక్షలతో ఆస్పత్రుల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు, బీసీ, ఎస్సీలకు తగిన రిజర్వేషన్లు కల్పించామన్నారు. నూతన ఆర్‌వోఆర్ చట్టం ద్వారా రైతులకు నూతన పాసుపుస్తకాలు జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. భూ సమస్యలపై గతంలో తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. నేడు తహసీల్దార్ సమక్షంలోనే సమస్యలు పరిష్కారం కానున్నాయన్నారు. కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ భూ భారతి చట్టం ప్రకారం దరఖాస్తులు చేసుకున్న వారికి న్యాయమైన సేవలు అందుతాయన్నారు. ఈ చట్టం ద్వారా రెవెన్యూ అధికారులకు పూర్తిస్థాయిలో అధికారం ఇచ్చారన్నారు. అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి మాట్లాడుతూ ధరణి పోర్టల్, నూతన చట్టంపై రైతులకు సవివరంగా తెలియజేశారు. దంతాలపల్లి మండలం భూ భారతి చట్టం అమలు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైనందున ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఏడీ ఎస్ఎల్ఆర్ఏ నర్సింహమూర్తి, డీఏవో విజయనిర్మల, ఆర్డీవో గణేష్, తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఎంపీడీవో వివేక్‌రాం, ఎంపీవో మమ్మద్ అఫ్సరపాషా, పీఏసీఎస్ చైర్మన్ సంపెట రాము, గిర్దావర్ రాజు, నజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో మరుగుదొడ్లు నిర్మించాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్


మహబూబాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ ద్వారా గ్రామాల్లోని విద్యాసంస్థల్లో మరుగుదొడ్లు నిర్మించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మహబూబాబాద్‌లోని కలెక్టరేట్‌లో మంగళవారం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ మిషన్ ద్వారా మంజూరైన పథకాలను గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం, స్వచ్ఛత, సంరక్షణ, పారిశుధ్యం, పరిశుభ్రత పాటించడం, శ్రేష్ఠభారత్ మిషన్ ద్వారా గ్రామీణ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, రైతు వేదికలు, జీపీ భవనాల్లో, జనసంచారం అధికంగా ఉన్న ప్రదేశాల్లో స్త్రీ, పురుషులకు వేర్వేరుగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిలవకుండా చర్యలు తీసుకోవడం, డంపింగ్‌యార్డుల నిర్వహణ, వ్యక్తిగత మరుగుదొడ్లు, కమ్యూనిటీ మరుగుదొడ్లు నిర్మించాలని, ఇంకుడుగుంతల నిర్మాణం చేపట్టాలని సూచించారు. జిల్లాకు కేటాయించిన భారత్ మిషన్ లక్ష్యాలను అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో, అధికారులు మధుసూదనరాజు, పురుషోత్తం, విజయనిర్మల, రవీందర్‌రెడ్డి, హరిప్రసాద్, ధనమ్మ, దేశీరాంనాయక్, రవి, సురేష్, శ్రీమాన్, రవికుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

ఎండల వేళ..

మూత్రపిండాలు జాగ్రత్త



డాక్టర్ బైరం రణధీర్‌తో.. రేపు ఆంధ్రజ్యోతి ఫోన్ ఇన్

డాక్టర్ బైరం రణధీర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, యూరాలజీ విభాగం, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కేఎంసీ, ఎంజీఎం

వరంగల్ మెడికల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఎండలు తీవ్రంగా ఉన్నాయి. తీవ్రమైన వేడి కారణంగా చాలామంది అనారోగ్యం బారిన పడుతున్నారు. చాలా మందిలో మూత్రపిండాలకు రక్త ప్రసరణ తగ్గుతుండటం కనిపిస్తోంది. ఇది మూత్రపిండాలు పాక్షికంగా గానీ, పూర్తిగా గానీ క్షీణించడానికి దారితీస్తుంది. ప్రధానంగా కిడ్నీలో రాళ్లు, మూత్ర నాలాల శ్లేష్మ పొరల్లో ఇన్ఫెక్షన్లు లాంటివి సంభవిస్తాయి. ప్రస్తుతం చాలామంది డీహైడ్రేషన్ లక్షణాలతో సతమత మవుతున్నారు. ఈ క్రమంలో ఎండల వేళ మూత్రపిండాల ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలుసుకోవడంతో పాటు పలు అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు 'ఆంధ్రజ్యోతి' గురువారం నిర్వహించే ఫోన్‌ఇన్ ద్వారా డాక్టర్ బైరం రణధీర్‌ను సంప్రదించొచ్చు.

సమయం : గురువారం
ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు

సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు
70938 47967

PUBLIC NOTICE

This is to inform you that as per your instructions I have issued publication under the head "Public Notice" in "Andra jyothi Mahabubabad Edition date : 30-04-2025 calling the objection if any form the general pulic within five days from the date of publication, with respect to loss of Original Link Document vide Doc.No. 223/2002, My client's Original regd Sale Deed document No.785/2005 pertains to schedule property covered by the referred Paper Publication. That my client Mr. Kondle Umesh, S/o. Somaiah, R/o.H.No. 16-211/A, Thorrur Village, & Mandal, Mahabubabad District. Is availing housing loan from D.C.B. Bank, Hanamkonda branch by keeping the shedule property covered by the above referred paper publication as security by way of Registered Mortgage with CIFCL. I hereby confirm that till today I have not received any claim (or) objections from the public with regard to subject matter coveredy under the above referred paper. Hence, I am issuing "NO CLAIM LETTER/CERTIFICATE" confirming that there are no objections of claims with regard to the shedule property covered under the above referred paper publication issued by me.

Sd/- Tatikonda Krupavathi L.L.B.,M.Com
Advocate
Vill : Ammapuram, Mdl : Thorrur, Dist. Mahabubabad. Cell : 7036120535



WANTED TEACHERS

KJHS is seeking for dynamic, sincere, skilled & energetic candidates for the following post.

High School : ✦ Maths ✦ Physics ✦ Social
IIT : ✦ Maths ✦ Physics ✦ Chemistry
Pre-Primary : ✦ Montessori trained teachers
✦ Academic coordinator, PET's, Accountant, Wardens, Computer, Classical Dance, Art & Craft.

-: NOTE :-
Trained and well experienced teachers with good English fluency is the must.

Interested candidates may attend for demo with resume and certificates On 2nd May to 5th May, 2025. Timings : 9:00 am to 2:00 pm.

KARUNYA JYOTHI HIGH SCHOOL
Vill & Mdl : Nallabelly, Dist : Warangal - 506349
Cell : 8074991901, 8074976276, 9000750680

ఆరోగ్యమే మహాభాగ్యం
అమృతహస్తం హెల్త్‌కార్డు లక్ష్యం
అమృత మల్టీస్పెషాలిటీ హాస్పిటల్
BUDDHA SHANKAR
Managing Director
"భద్రత అనేది మీకు - మీ కుటుంబానికి చక్కని అమృత హస్తం హెల్త్‌కార్డు
- ఈ కార్డు యొక్క ముఖ్య ఉద్దేశ్యం పేషంట్‌కు ఆర్థికంగా లబ్ధి చేకూర్చాలని మా ఆకాంక్ష.
- కేవలం రూ. 299/-లు చెల్లించి మొత్తం కుటుంబ సభ్యులు ఈ క్రింది విధంగా డిస్కౌంట్ పొందగలరు.
- ఈ కార్డు మీరు తీసుకున్న తేది నుండి మూడు (3) సంవత్సరముల కాల వ్యవధి వరకు వర్తించును.
- ఈ కార్డు తీసుకున్న సభ్యులకు మా హాస్పిటల్ నందు చూపించుకొన్నచో OP Fee 50%, Medical Shop 10%, Lab 50%, X-Ray, CT Scan, USG Scan, MRI Scan 30% అన్ని రకాల అడ్మిషన్లు మరియు ఆపరేషన్స్‌లలో 30 డిస్కౌంట్ ఇవ్వబడును.
- ఈ కార్డు ఉన్న సభ్యుల పిల్లలు డెలివరి అయినచో ఆడపిల్ల పుట్టినచో రూ. 3,116/-లు మరియు మగ పిల్లవాడు పుట్టినచో రూ. 2,116/- అదనంగా పారితోషికం ఇవ్వబడును.
- ప్రస్తుతం మన హాస్పిటల్‌లో గల ఆర్థోపెడిక్, జనరల్ ఫిజిషియన్, గైనకాలజి, జనరల్ సర్జన్, ఇ.ఎన్.టి. పల్మనాలజి, పెడియాట్రిక్స్, రేడియేషన్ అంకాలజిస్టులకు సంబంధించిన డాక్టర్స్ కలరు.
24/7 డ్యూటీ డాక్టర్స్ పర్యవేక్షణలో నడుపబడును.
ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు గలవారికి క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ సౌకర్యం కలదు
2వ బస్‌డిపో ఎదురుగా, విజయ టాకీస్ రోడ్, కాకాజీ కాలనీ, హనుమకొండ.
© 7794811193, 9393951289

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళ వారం & శుక్ర వారం మాత్రమే కలర్ స్క్వేర్ సెం.మీ. Rs. 220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411677, 9985411676,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232

పశుసంవర్ధక శాఖలో ఇష్టారాజ్యం

- విధులకు ఉద్యోగుల ఎగనామం
- తమ స్థానాల్లో చిరుద్యోగుల నియామకం
- తమ వేతనం నుంచి కొంత ఇస్తున్నవైనం
- ప్రైవేటు వ్యాపారాల్లో డాక్టర్లు బిజీబిజీ



హనుమకొండ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : పశు సంవర్ధకశాఖలో కిందిస్థాయి ఉద్యోగులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. విధులకు హాజరుకాకుండా ఎగనామం పెడుతున్నారు. తమకు బదులు తక్కువ వేతనంతో వేరే ఉద్యోగులను పెట్టుకొని తమ వేతనం నుంచి కొంత వారికి ఇచ్చి పనులు చేయించుకుంటున్నారు. తాము మాత్రం ఇతర వ్యాపారాలు, వ్యక్తిగత పనుల్లో బిజీగా ఉంటున్నారు. నెలకోసారి వచ్చి అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు పెట్టి టంచనుగా జీతం అందుకుంటున్నారు. హనుమకొండ జిల్లా పశు సంవర్ధక శాఖలో అటెండర్ సహా కింది స్థాయి ఉద్యోగాలు అనేకం ఖాళీగా ఉన్నాయి. దీంతో పశువులకు వైద్యం చేయడంలో సహాయకులు లేక వెటర్నరీ డాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నవాళ్ల సరిగా విధులకు హాజరుకావడం లేదు. తమకు బదులు ప్రైవేటుగా నెలకు కొంత వేతనమిచ్చి వేరేవారితో డ్యూటీ చేయిస్తున్నారు. ప్రధానంగా గ్రామాల్లోని వెటర్నరీ సబ్ సెంటర్లలో ఈ వ్యవహారం జోరుగా సాగుతున్నట్టు ఇటీవల పై అధికారులు ఆకస్మికంగా జరిపిన తనఖీల్లో వెల్లడైనట్టు తెలుస్తోంది. ప్రతీ సబ్‌సెంటర్‌లో ఒక లైవ్‌స్టాక్ అసిస్టెంట్ (ఎల్ఏ)తో పాటు ఒక అటెండర్ తప్పని సరిగా ఉండాలి. రైతులు మండల కేంద్రాల్లో ఉండే వెటర్నరీ ఆసుపత్రులకు రావలసి అవసరం లేకుండా తమకు అందుబాటులో ఉండే ఈ సబ్‌సెంటర్లకు పశువులను తీసుకువచ్చి వైద్యం చేయించుకుంటారు. పశువులకు చికిత్స చేయడంలో ఈ చిరుద్యోగుల అవసరం ఎంతో ఉంటుంది. సబ్‌సెంటర్లను ఊడ్చి శుభ్రం చేయడం, తాగునీటిని ఏర్పాటు చేయడం, పశువులకు చికిత్స చేసేప్పుడు కదలకుండా వాటిని పట్టుకోవడం, మందులు, చికిత్సా పరికరాలు అందించడం ఇతరత్రా విధులను వీరు నిర్వర్తించాల్సి ఉంటుంది. పశువులకు చికిత్స అందించడంలో వీరికి ఉన్న అనుభవం ఎంతో ఉపయోగపడుతుంది. కాగా, చాలా సబ్ సెంటర్లలో వీరు విధులకు సక్రమంగా హాజరుకాక తమకు బదులు వేరే వారిని పెట్టుకొని ఏదో విధంగా నెట్టుకువస్తున్నారు. ఒక్కో కింది స్థాయి ఉద్యోగికి సర్వీస్‌ను బట్టి గరిష్ఠంగా నెలకు రూ. 50వేల నుంచి రూ.60వేల వరకు వేతనం అందుతుంది. ధర్మసాగర్ మండలం రాంపూర్‌లోని వెటర్నరీ సబ్ యూనిట్‌లోని ఓ కింది స్థాయి ఉద్యోగి రెండేళ్లుగా విధులకే హాజరుకావడంలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ ఉద్యోగి తనకు బదులు మరో వ్యక్తిని నియమించుకొని ఆయనతో పనులు చేయిస్తున్నట్టు తెలుస్తోంది. ఇందుకుగాను ఆ వ్యక్తికు నెలకు రూ.8వేల చొప్పున వేతనం ఇస్తున్నట్టు సమాచారం. ఈ విషయంలో తనపై చర్యలు తీసుకోకుండా ఉండేందుకు తనపై ఉద్యోగికి కూడా రెండేళ్లగా నెలకు రూ.5వేల చొప్పున ముడుపులను ముట్టచెబుతున్నట్టు తెలుస్తోంది. ఈ ఉద్యోగి కుమారుడు కూడా ఇదే జిల్లాలోని ఓ పశువుల ఆసుపత్రిలో వైద్యుడిగా పని చేస్తుండడం గమనార్హం. హసన్‌పర్తి మండలం పెగడపెల్లిలోని ఓ ప్రాథమిక పశు వైద్యశాలలో కూడా ఇదే తంతు నడుస్తున్నట్టు సమాచారం. పలు ఇతర వెటర్నరీ సబ్ సెంటర్లలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నట్టు ఆరోపణలున్నాయి. ఈ కింది స్థాయి ఉద్యోగులు విధులకు రాకుండా ప్రైవేటు వ్యాపారాలు, ఇతరత్రా వ్యక్తిగత పనుల్లో బిజీగా ఉంటున్నారు. పై అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి ఇలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల జాబితా సిద్ధం?

అర్హులు 4వేలు.. ఎల్-1 జాబితాపై కసరత్తు ● ఆందోళనలో లబ్ధిదారులు


ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇల్లు

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇల్లు లేని అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకుపోతోంది. అందులో భాగంగానే ప్రతీ గ్రామంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి దరఖాస్తులు తీసుకున్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారి జాబితాను నివేదించారు. తొర్రూరు మండలంలోని 29 గ్రామాల్లో 49,300 మంది దరఖాస్తు చేసుకోగా సుమారు 4వేల మంది అర్హులుగా ఉన్నట్లు గుర్తించారు. అనంతరం వాటిని పరిశీలించి మరోమారు గ్రామసభ నిర్వహించి అర్హులైన వారి జాబితాను ప్రజలకు చదివి వినిపించారు. అప్పటి నుంచి ఎవరికి ఇల్లు వస్తుందనే ఆందోళనలో లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. చివరకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఎల్-1 లబ్ధిదారులు సుమారు 600 మందిని ఎంపిక చేయడానికి ఇందిరమ్మ కమిటీలు, గ్రామంలోని నాయకులు కసరత్తులు చేస్తున్నారు. అయితే అన్ని విధాలుగా అర్హతలు ఉన్నా లబ్ధిదారులు తమ కు ఇళ్లు వస్తాయో లేదోనని ఆందోళన చెందుతున్నారు. కొన్ని గ్రామాల్లో నిజమైన అర్హులతో పాటు అధికార పార్టీ నాయకులు, వారి అనుయాయులకు కేటాయిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అయితే ఇప్పటి వరకు మండలంలో స్థానిక అధికార పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారుల ఎంపిక చేస్తుంటే అధికారులు మాత్రం ఏ గ్రామానికి ఎన్ని మంజూరయ్యాయనే విషయాన్ని మాత్రం స్పష్టం చేయడం లేదు. దీంతో ఏ గ్రామానికి ఎన్ని ఇళ్లు మంజూరీ అయ్యాయో తెలియకుండానే ఎంపిక ఎలా చేస్తున్నారని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో పైలెట్ గ్రామంగా ఖానాపురం గ్రామాన్ని ఎంచుకున్నారు. ఆ గ్రామంలో 961 మంది జనాభా ఉండగా 342 మంది ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నారు. అందులో అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి 81 మందిని అర్హులుగా గుర్తించినట్లు పంచాయతీ కార్యదర్శి వెల్లడించారు. అయితే ఇందిరమ్మ ఇల్లు అనేది కేవలం మహిళల పేరు మీదుగానే మం జూరీ అవుతుండటంతో పురుషుల పేర్ల మీద మంజూరైన వారి పేర్లను సైతం మహిళల పేరు మీదకు మార్చి పంపించినట్లు వెల్లడిస్తున్నారు.

● అర్హులందరికీ ఇళ్లు అందిస్తాం: యశస్విని రెడ్డి, ఎమ్మెల్యే

ఇందిరమ్మ ఇళ్లను పార్టీలకు అతీతంగా నిజమైన అర్హులకు అందిస్తాం. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి వద్దకు అధికారులు వెళ్లి పరిశీలించి లబ్ధిదారులను గుర్తించారు. గ్రామాల వారీగా వచ్చిన ఇళ్ల ప్రకారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలు, పార్టీలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించి అందిస్తాం.

కాజీపేట మీదుగా తిరుపతికి వీక్లీ స్పెషల్ రైలు

కాజీపేట, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : కాజీపేట మీదుగా తిరుపతికి వీక్లీ స్పెషల్ రైళ్ల నడిపించేందుకు రైల్వే అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. (08253) కాజీపేట జంక్షన్ - తిరుపతి మే 6, 13, 20 27, జూన్ 3, 10, 17, 24 తేదీల్లో మధ్యాహ్నం 1.30 గంటలకు కాజీపేటలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9 గంటలకు తిరుపతికి చేరుకుంటుంది. (07254) తిరుపతి - కాజీపేట మే 7, 14, 21, 28, జూన్ 4, 11, 18, 25 తేదీల్లో మధ్యాహ్నం 12.30 గంటలకు తిరుపతిలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8 గంటలకు కాజీపేటకు చేరుకుంటుంది. ఈ రైలు కాజీపేటలో బయలు దేరి చర్లపల్లి మీదుగా వికారాబాద్, గుంతకల్, గుత్తి, రాయపూర్, కడప, రేణిగుంట, తిరుపతికి చేరుకుంటుంది. ఈ రైలుకు జనగామ, భువనగిరి, చర్లపల్లి, సనత్‌నగర్, లింగపల్లి, వికారాబాద్, తాండూర్, సేడం, రాయచూర్, మంత్రాలయం, గుంతకల్, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, కోడూర్, రేణిగుంట, రైల్వే స్టేషన్లలో హాల్టింగ్ సౌకర్యం కల్పించినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. సుబేదారి ఎస్సై సుమన్ తెలిపిన వివరాల ప్రకారం.. ధర్మసాగర్ మండలం మల్లక్‌పల్లి గ్రామానికి చెందిన కొలిపాక రంజిత్ (29) హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు షాపులో పనిచేస్తున్నాడు. సోమవారం ఇంటికి వచ్చిన రంజిత్ అదేరోజు రాత్రి ఇంట్లో ఉరేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని ఎంజీఎంకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రంజిత్‌కు భార్య, కూతురు ఉన్నారు.

నేటి నుంచి విద్యార్థులకు ఉచిత శిక్షణ శిబిరం

హనుమకొండ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : జనవిజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 30 నుంచి మే 4వ తేదీ వరకు ఉచిత వేసవి శిక్షణా శిబిరాలను నిర్వహిస్తున్నట్టు జనవిజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కాజీపేట పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండలోని మర్కజీ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు ఉదయం 8 నుంచి 11.30 గంటల భౌతిక, గణిత, జీవశాస్త్ర మెళకువలు, అరిగామి, మ్యాజిక్, యోగ, శాస్త్రవేత్తల ముఖాముఖీ తదితర అంశాల్లో శిక్షణ ఇస్తారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ శిక్షణా శిబిరంలో పాల్గొనవచ్చు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం సెల్ నెంబర్ 83280 26266 లేదా ప్రధాన కార్యదర్శి రామంచ భిక్షపతి సెల్ నెంబర్ 970168 1985కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు.

పూడికతీత పనులను వేగవంతం చేయాలి

భద్రకాళి చెరువును పరిశీలించిన హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య


భద్రకాళి చెరువు పూడికతీత పనులు పరిశీలిస్తున్న కలెక్టర్లు, అధికారులు

హనుమకొండ కలెక్టరేట్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి) : భద్రకాళి చెరువుపూడిక తీత పనులు వేగవంతం చేయాలని కలె క్టర్ ప్రావీణ్య అన్నారు. పూడికతీత పనులు, మట్టిని డంపింగ్ చేయడానికి ప్రతిపాదిత ప్రభుత్వ స్థలాలను కలెక్టర్ ప్రా వీణ్య మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీవాకడేతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పూడికతీత పనులకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడిక తీత పనుల్లో భాగంగా బ్లాకులవారీగా మట్టిని తీసి బయటకు పంపించాలన్నారు. గడువులోగా పూడికతీత మట్టి తరలింపునకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. చెరువు మట్టిని డంపింగ్ చేసేందుకు నగరం చుట్టుపక్కల ఉన్న అనువైన స్థలాల జాబితాను రెవెన్యూ అధికారులు వెంటనే సాగునీటి పారుదల శాఖ అధికారులకు అందజేయాలన్నారు. ప్రతిపాదిత ప్రభుత్వ స్థలాల్లో చెరువుపూడికతీత మట్టిని డంపింగ్ చేయాలని సూచించారు. జూన్ 15 నాటికి చెరువుపూడిక తీత పనులు ఆఖరిగడువుగా ఉన్నందున గడువులోగా పూడికతీత, మట్టి తరలింపు ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. తమ పొలాల్లోకి చెరువు మట్టిని తీసుకెళ్లేందుకు ఆసక్తిఉన్న రైతులు సాగునీటి పారుదల శాఖ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, రెవెన్యూ, సాగునీటి పారుదల, కుడా, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

● నల్లమట్టి కొనుగోలుకు ఆహ్వానం..

మామునూరు: భద్రకాళి చెరువు పూడికతీత కావలసిన వారు నిర్ణీత రుసుము చెల్లించి తీసుకెళ్లవచ్చని అధికారులు ప్రకటించారు. 1క్యూబిక్ మీటర్ మట్టికి రూ.71.83 చొప్పున చెల్లించి కార్యనిర్వాహక ఇంజనీర్, ఇరిగేషన్ డివిజన్ నెం.2 నక్కలగుట్ట కార్యాలయంలో సంప్రదించాలని ఇరిగేషన్ ఈఈ ఎం.శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 9515483828, 9440638401 ఫోన్ చేయాలని ఆయన సూచించారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

● ఎమ్మెల్యే యశస్విని రెడ్డి


కర్కాల గ్రామంలో సంవిధాన్ పాదయాత్రలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు మంగళవారం తొర్రూరు మండలంలోని కర్కాల గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. భారత రాజ్యాంగంపై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసగా పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు.

ప్రతీ పౌరుడు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ముందుకు రావాలని సూచించారు. చేతిలో అంబేద్కర్, గాంధీ చిత్రపటాలను పట్టుకొని పాదయాత్రలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గోపాలగిరి గ్రామంలో వడదెబ్బతో మృతి చెందిన ఎన మాల సారయ్య కుటుంబాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి పరామర్శించి, తల్లిదండ్రులు, భార్య రజితను ఓదార్చారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, సోమ రాజశేఖర్, హమ్యానాయక్, మాల మహానాడు అధ్యక్షుడు చిట్టిమల్ల మహేష్, కాంగ్రెస్ నాయకులు గంజి విజయ్‌పాల్‌రెడ్డి, పొనుగోటి సోమేశ్వర్‌రావు, రామచంద్రయ్య, సురేందర్ రెడ్డి, అశోక్‌రెడ్డి, రవినాయక్, వెంకట్ రెడ్డి, ప్రశాంతి, ఉష తదితరులు పాల్గొన్నారు.



WANTED
★ Wanted Female English Teacher Who has good Fluency in English Communication & Has Experience in Teaching Social, Mathematics & Hindi For Classes 1st to 7th in Pradeep High School (E.M).HNK. Cell.No: 9515261096
AJW-237161

WANTED
★ Wanted M.B.B.S. Lady Duty Doctor at Mamatha Maternity and Children Nursing Home, Narsampet, Warangal. Cell : 9440170371, 9849250064
AJW-237068

WANTED
★ MS Office & Multimedia Teaching చేయుటకు Trainer (Full Time/Part Time) కావలెను Monthly Salary Rs.15,000/- Vidyarthi Computers. Cell.No: 6309013619
AJW-6606

WANTED
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు టెలికాలర్, రిసెప్షనిస్ట్ మరియు సిస్టమ్ ఆపరేటింగ్, సెక్యూరిటీ గార్డ్స్ సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 8,000/- నుండి 16,000/-. సం॥ప్ర॥ 8309693457
AJW-154300

సెక్యూరిటి గార్డ్స్ కావలెను
★ Wgl, HNK నందు గల Show Rooms, Hospitals మరియు అపార్ట్‌మెంట్స్ నందు గార్డ్స్ వెంటనే కావలెను. 12గం॥ డ్యూటీ జీతం : 10,000/- నుండి 15,000/- + ESI, EPF. సం॥ప్ర॥ 8978459111
AJW-506

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
9985411677
9985411676
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

PLOT FOR SALE
★ హన్మకొండ, పోలీసు కాలని, జులైవాడ, రామాలయం దగ్గర, ఇ.నెం. 1-9-655 గల 266 చ॥గజాలు ఖాళీ ప్లాటు అమ్మబడును. సం॥ప్ర॥ 9849144438
AJW-237216

PLOT FOR SALE
★ హన్మకొండ, హంటర్ రోడ్డు రాజ్ హోటల్ వెనుకాల నంది హిల్స్ నందు LRS Approved 150 చ॥గజాలు, 50 సంవత్సరాల లింక్ డాక్యుమెంటు గలది. అమ్మబడును. సం॥ప్ర॥ 9849144438
AJW-237217

HOUSE FOR SALE
★ హనుమకొండ మచిలీబజార్ వేయి స్తంభాల ఆలయం వెనుక ఇ.నెం : 7-4-103, 645 చ॥గ॥ ఇల్లు RCC తో కలుపుకొని/ Open Land అమ్మకానికి కలదు. సం॥ప్ర॥ 9866776929, 9704115598
AJW-237144

సమ్మర్ స్పెషల్ ఆఫర్
★ శ్రీ శైలి బ్యూటీ పార్లర్ only అడ్మిషన్ ఫ్రీ. 2,000/- కి with సర్టిఫికెట్ ఫ్రీ బ్యూటీషన్, మగ్గం వర్క్స్ కోర్స్ నేర్పించబడును. సం॥ప్ర॥ 9989060668
AJW-14797

CHANGE OF NAME
★ I, NAGASRI VALABOJU (Old Name), H.No : 9-10-153, Girmajipet, Waranagl, T.G., Have Changed my Name from NAGASRI VALABOJU to KARUNA RUDROJU (New Name) W/o. KRISHNA CHARY RUDROJU in all my Records.
AJW-237301

CHANGE OF NAME
★ I, SRINIVASA RAO ANNAMANENI, H.No: 2-6-1406, Bhavani Nagar, Haunmakonda, T.G. Have Changed my minor Daughter Name from SREEJATHA VEDA ANNAMANENI (Old Name) to JATHAVEDA ANNAMANENI (New Name), in all my minor Daughter Records
AJW-237301

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ


రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో రవిరాథోడ్

మరిపెడ ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): మరిపెడలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భూక్యా రవి రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులు, రిజిస్టర్లు తనిఖీ చేసి ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, సమయపాలన పాటించని సిబ్బందిపై సీసీఏ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి గుగులోతు రవి, డాక్టర్ స్వామి, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, మమత, జ్యోతి పాల్గొన్నారు.

రేపు బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు

వరంగల్ స్పోర్ట్స్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లాస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్టు హనుమకొండ జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లారెడ్డి, రడం శ్రీనివాస్‌లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి హనుమకొండ జేఎన్ఎస్‌లో ఈ పోటీలు జరుగుతాయని వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఆసక్తిగల క్రీడాకారులు బుధవారం సాయంత్రం వరకు పేర్లు నమోదు చేసుకోవాలని, వివరాలకు 76750 51084, 90000 57005 సెల్ నెంబర్‌లలో సంప్రదించాలని అధ్యక్ష, కార్యదర్శులు సూచించారు.

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

● జిల్లా ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): యువత దేశ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ అన్నారు. మహబూబాబాద్‌లోని జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించే దిశగా జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల యువత భౌతిక, మానసికంగా క్షీణించి తమ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. సమాజానికి ఇదొక తీవ్ర సంకేతమన్నారు. డ్రగ్స్ బానిసత్వం వల్ల నేరాలు పెరిగిపోతున్నాయని, యువత చదువు, ఉద్యోగం లాంటి లక్ష్యాల నుంచి దూరమవుతున్నారని తెలిపారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, నిల్వ, సరఫరా వంటి వాటిపై కఠినమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. విద్యార్థులు, యువత తమ లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ధారించుకుని డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు బానిస కాకుండా జీవితంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై అవగాహన కల్పించే కార్యక్రమంలో యువత, పౌరులు భాగస్వాములు కావాలన్నారు. జిల్లాను డ్రగ్స్ రహిత ప్రాంతంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యత వహించాలని సూచించారు. ఎక్కడైనా మాదకద్రవ్యాలు నిల్వ ఉంటే డయల్ 100కు, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతిరావు, ఏఆర్ డీఎస్పీ విజయ్‌ప్రతాప్, రూరల్ సీఐ సర్వయ్య, డీసీఆర్బీ సీఐ సత్యనారాయణ, సీసీఎస్ సీఐ హత్తిరాం, ఆర్ఐ భాస్కర్, ఎస్సైలు తహేర్‌బాబా, ఝాన్సీ పాల్గొన్నారు.

వరించిన అదృష్టం

నాలుగు బార్‌షాపులకు 491 మంది పోటీ ● డ్రా ద్వారా ఎంపిక చేసిన కలెక్టర్


లక్కీ డ్రాలో టోకెన్ నెంబర్ చెప్తున్న కలెక్టర్

వరంగల్ క్రైం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ వరంగల్‌లోని నాలుగు బార్‌షాపులకు దరఖాస్తు చేసుకున్న వ్యక్తుల్లో గత రెండు రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు ఎక్సైజ్ అధికారులు మంగళవారం లక్కీ డ్రాతో తెర దింపారు. గతంలో రెన్యూవల్ కాకుండా మిగిలిపోయిన నాలుగు బార్‌షాపులకు లైసెన్స్‌లు జారీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానించగా 491 దరఖాస్తులు వచ్చాయి. మంగళవారం కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో లక్కీడ్రాకు ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా డ్రా తీసి మద్యం షాపులను దక్కించుకున్న వారి నెంబర్లను ప్రకటించింది. డ్రాలో మొదటగా హనుమాన్ మాలలో ఉన్న జీడికల్‌కు చెందిన కొలగాని మనోజ్‌కుమార్ నెంబర్ 464 రావడంతో మంగళవారం రోజున మాలలో ఉన్న వ్యక్తికి రావడంతో హనుమాన్ ఆశీస్సులు ఉన్నాయని హాల్‌లోని ప్రతి ఒక్కరూ చర్చించుకోవడం జరిగింది. ఆ తర్వాత హనుమకొండకు చెందిన మెరుగు రాజుకుమార్, రాయపర్తికి చెందిన పోశాల కౌండిన్య, పాలకుర్తికి చెందిన తాళ్లపల్లి భాగ్యలక్ష్మీ లక్కీ డ్రాలో షాపులను దక్కించుకున్నారు అనంతరం షాపులు దక్కించుకున్నవారికి కలెక్టర్ కన్ఫర్మేషన్ లెటర్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు, వరంగల్ అర్బన్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె. చంద్రశేఖర్, ఇన్స్‌పెక్టర్స్ చంద్రమోహన్, దుర్గాభవాని, ప్రభాకర్, రాజు, ఆనందరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్స్‌పెక్టర్స్, ఎస్సైలు పాల్గొన్నారు.

హేచరీస్ కంపెనీకి సైబర్ నేరస్థుడి టోకరా

- యజమానినంటూ గుమస్తాను నమ్మబలికి రూ.1.60కోట్లు లూటీ
- నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు


వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ ఫణిందర్

వరంగల్ క్రైం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి వరంగల్‌లోని ఓ ప్రముఖ హెచరీస్ కంపెనీలో పనిచేసే గుమస్తాకు సైబర్ నేరస్థుడు టోకరా వేశాడు. సంస్థ యజమానినంటూ నమ్మించి అసలు యాజమాని ఖాతాలోని రూ. 1.60కోట్లను లూటీ చేశాడు. చివరకు సంస్థల అసలు యజమానితో కలిసి గుమస్తా చేసిన సైబర్ విభాగం పోలీసులకు ఫిర్యాదుతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో మంగళవారం ఆ సైబర్ నేరస్థుడిని అరెస్టు చేయగా.. ఆ వివరాలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైం విభాగం ఇన్‌చార్జ్ ఏసీపీ సీహెచ్ఆర్ వీ ఫణిందర్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఉమ్మడి వరంగల్‌లోని ఓ ప్రముఖ హేచరీస్ కంపెనీలో పనిచేసే గుమస్తాకు ఈ నెల 19 న గుర్తుతెలియని వ్యక్తి వాట్సాప్‌లో మెసెజ్ పంపి 'నేను మీ యజమానిని. ఇది నా కొత్త ఫోన్ నెంబర్ సేవ్ చేసుకో' అని చెప్పాడు. దీంతో ఆ ఫోన్ నెంబర్ సేవ్ చేసుకున్న గుమస్తా యజమానితో మాట్లాడుదామని మరుసటి రోజు కాల్ చేయగా మీటింగ్‌లో ఉన్నానని పెట్టేశాడు. ఆ తర్వాత రోజు సదరు నేరస్థుడు గుమస్తాకు ఫోన్‌చేయగా.. యజమాని అనుకుని గుమస్తా ఫోన్‌లిఫ్ట్ చేశాడు. ఈ క్రమంలో తన ఖాతాల్లో ఎంత డబ్బు ఉందో చెక్‌చేయమని చెప్పి, వివిధ ఆర్థిక లావాదేవిల గురించి అడిగి తెలుసుకున్నాడు. ఆ ఖాతాల్లో ఉన్న డబ్బును తాను చెప్పే ఖాతాకు పంపాలని సూచించడంతో తన యజమానే చెప్పాడని నమ్మిన గుమస్తా రెండు దఫాలుగా రూ.కోటి 68 లక్షలను ట్రాన్స్‌ఫర్ చేశాడు. ఆ తర్వాత మరోసారి ఫోన్ చేసిన సమయంలో మాటలను బట్టి సదరు వ్యక్తిపై అనుమానం వచ్చిన గుమస్తా.. అంతకుముందున్న యజమాని నెంబర్‌కు ఫోన్‌కు కాల్ చేయగా.. ఆయన ఎత్తడం, జరిగిన విషయం చెప్పడంతో గుర్తుతెలియని వ్యక్తి తమను మోసగించాడని గుర్తించారు. వెంటనే వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లోని సైబర్ విభాగంలో హేచరీస్ సంస్థ యజమాని, గుమస్తా కలిసి ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టిన పోలీసులు నిందితుడు యూపీకి చెందిన ప్రదీప్‌కుమార్ (39)గా గుర్తించి అరెస్టు చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో సైబర్ క్రైం ఇన్స్‌పెక్టర్ యాసిన్, ఎస్సైలు చరణ్, శివ, కానిస్టేబుళ్లు శివ, జహార్ పాల్గొన్నారు. అయితే సదరు నిందితుడు ఆడబ్బును పలు ఖాతాలకు మళ్లించాడని, పూర్తి విచారణ తర్వాతే సీజ్ లేదా రికవరీ జరుగుతుందని సమాచారం.

ఆయిల్‌పామ్ తోట..
లాభాల పంట



మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామంలో గోపాల్‌రెడ్డి పొలంలోని ఆయిల్‌పామ్ చెట్లు

- 9నెలల్లోనే 41 మెట్రిక్ టన్నుల రాబడి
- మానుకోట జిల్లాలో అధిక దిగుబడి సాధించిన గోపాల్‌రెడ్డి
- దిగుబడికి పచ్చరొట్ట రహస్యం

మహబూబాబాద్ అగ్రికల్చర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : 'పక్క జిల్లాల రైతులు ఆయిల్‌పామ్ తోటలు వేసి, లాభాలు గడిస్తుంటే.. తానెందుకు అదే పంటను సాగుచేసి లాభాలు పొందకూడదని ఛాలెంజ్‌గా తీసుకుని వాణిజ్య పంటలను సాగు చేయడం వదిలేసి ఉద్యానశాఖ ప్రోత్సాహంతో ఆయిల్‌పామ్ మొక్కలను నాటి, మహబూబాబాద్ జిల్లాలోనే అధిక గెలల దిగుబడి సాధిస్తున్న ఓ రైతు విజయగాథ ఇది. ఆ రైతుపేరు.. రూపిరెడ్డి గోపాల్‌రెడ్డి. నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామం. జిల్లా ఉత్తమ రైతుగా రెండుసార్లు జిల్లా పూర్వ కలెక్టర్లు శివలింగయ్య, వీపీ గౌతమ్, ఎస్పీ కోటిరెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. గోపాల్‌రెడ్డి కృషి, పట్టుదలతో తోట కేవలం 9 నెలల కాలంలోనే ఆరు ఎకరాలలో 41 మెట్రిక్ టన్నుల ఆయి ల్‌పామ్ గెలల దిగుబడి సాధించాడు. రూ.7.30 లక్షల ఆదాయం సాధించారు. ఎరువుల ఖర్చులు, పెట్టుబడి పోనూ... రూ.3.80 లక్షలు లాభం పొందాడు.

స్టడీ టూర్ ప్రేరణ...


ఉద్యాన శాఖ స్టడీ టూర్ కోసం మహబూబాబాద్ ప్రాంతం నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటకు వెళ్తుండగా.. ఆ రైతులతో పాటు గోపాల్‌రెడ్డి కూడా స్టడీటూర్‌కు వెళ్లారు. ఆ సమావేశానికి రైతులందరూ కారుల్లో రావడం, ఆయిల్‌పామ్ సాగు వివరాలు చెప్పి, అధిక దిగుబడి సాధించి లాభాలు గడిస్తున్నట్టు వారు అవగాహన కల్పించడంతో రైతు ఆ మాటలకు చైతన్యం చెందారు. తానెందుకు ఆయిల్‌పామ్ సాగు చేయకూడదని.. మనస్సులో బీజం నాటుకున్న గోపాల్‌రెడ్డి మహబూబాబాద్‌కు వెళ్లి ఉద్యానశాఖ అధికారులను కలిసి, తోట గురించి తెలుసుకుని ప్రభుత్వ రాయితీ పొందే విధంగా చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ నుంచి ఆ రైతు రాయితీలు పొందారు.

ఆరు ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు..

నెల్లికుదురు మండలం అలేరు గ్రామంలో గోపాల్‌రెడ్డికి 10 ఎకరాల భూమి ఉంది. అందులో నాలుగు ఎకరాల్లో వరి పొలం సాగు చేయగా, మరో ఆరు ఎకరాల్లో ఉద్యానవనశాఖ అధికారులు సూచించిన విధంగా ఆయిల్‌పామ్ మొక్కలను గోపాల్‌రెడ్డి సాగు చేశాడు. మొక్కలు నాటిన.. కేవలం రెండున్నర సంవత్సరంలో మొగ్గలు తీసివేసి క్రాప్‌ను వదిలివేయడం జరిగింది. దాంతో 34 నెలలో గెలల దిగుబడి రావడం ప్రారంభమైంది. మొదటి దిగుబడి 2024 జూలై 30న ఆరు టన్నుల దిగుబడి వచ్చింది. ఆ సమయంలో ఆ గెలలకు రూ.82 వేలు వచ్చాయి. ఈనెల 13న... 13వ దిగుబడిగా 5 మెట్రిక్ టన్నులు వచ్చింది. అవి అమ్మితే రూ.1.10 లక్షలు వచ్చాయి. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఆయిల్‌పామ్ తోటల సాగుపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో గెలలకు ధరలు పెరగడంతో ఈ రైతుకు కూడా లాభం చేకూరింది. ఇప్పటి వరకు 9 నెలల కాలంలో 13 క్రాప్‌ల ద్వారా 41 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. దానిపై రూ.7.30 లక్షలు వచ్చాయి. ఎరువులు, క్రిమిసంహారక మందులు, ఇతర పెట్టుబడులకు సుమారు రూ.3.50 లక్షల ఖర్చు పోనూ.. రూ.3.80 లక్షల వరకు ఆదాయం సమకూరింది. వచ్చే మరో మూడునెలల కాలంలో 10 నుంచి 20 టన్నుల దిగుబడి రానుండగా రూ.2 లక్షల వరకు ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

పచ్చరొట్టతోనే అధిక దిగుబడి..

ఆయిల్‌పామ్‌తోటల్లో అంతర్‌పంటలుగా పచ్చరొట్ట విత్తనాలైన జనుములు, జీలుగా బొబ్బ ర్ల విత్తనాలను వేసి, అందులోనే గోపాల్‌రెడ్డి కలియదున్నడం జరిగింది. ఇలా పచ్చరొట్ట విత్తనా లు ఏడుసార్లు వేసి కలియదున్నారు. దాంతో పాటు రసాయనిక ఎరువుల వాడకం, నీటిలో కరిగే ఎరువులను డ్రిప్ ద్వారా మొక్కలకు అం దించారు. కోడిపెంట, పశువుల పెంట, గొర్రెల పెంట లాంటి సెంద్రియ ఎరువులను ఐదుసార్లు వేయడంతో భూసారం పెరిగి అధికంగా గెలలదిగుబడి వచ్చింది.



చాలెంజ్‌గా తీసుకుని ఆయిల్ పామ్ సాగుచేశా..

- రూపిరెడ్డి గోపాల్‌రెడ్డి, రైతు, ఆలేరు, నెల్లికుదురు మండలం.

నేను అశ్వారావుపేటలో రైతులు సాగు చేసిన ఆయిల్‌పామ్ తోటల గురించి, లాభాలు సాధించడం చూసి చాలెంజ్‌గా తీసుకున్నా. నాకున్న పదెకరాల్లో ఆరు ఎకరాల్లో ఆయిల్‌పామ్ మొక్కలను వేశా. కోతుల బెడద, దొంగల బెడద లేదు. నా తోటకు పచ్చరొట్ట వేసి.. కలియదున్నడంతో భూసారం పెరిగింది. అదే అధిక దిగుబడి రావడానికి కారణమైంది. ఆయిల్ గెలలను అమ్మడానికి ఎలాంటి సమస్య రాలేదు. కొనుగోలు కేంద్రం వద్ద నేరుగా వేబ్రిడ్జిపై అన్‌లోడ్ చేయడమే. ఆయిల్‌పామ్ గెలల ధరలు పెంచడానికి కృషి చేసి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు కృతజ్ఞతలు.

లక్నవరంలో కనిష్ఠ స్థాయికి నీటిమట్టం

బోటింగ్ నిలిపివేత

వెలవెలబోతున్న పర్యాటక తీరం

గోవిందరావుపేట, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): పర్యాటక స్వర్గధామం లక్నవరం చెరువు వెలవెలబోతోంది. నీటిమట్టం అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోయింది. దీంతో టూరిస్టులు నిరాశ చెందుతున్నారు. మండలంలోని లక్నవరం చెరువు నీటినిల్వ సామర్థ్యం 35ఫీట్లు. ఈసారి యాసంగిలో 4500 ఎకరాలకు టైబందీ ప్రకటించడంతో వరి సాగుకోసం భారీగా నీటిని వినియోగించుకున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం నీటిమట్టం 11ఫీట్లకు చేరింది. లక్నవరం చెరువు పర్యాటకంగా ప్రాముఖ్యం పొందడానికి కారణం లేక్‌వ్యూ గెస్ట్‌హౌస్‌లు, ఉయ్యాల వంతెనలు, బోటింగ్. ఇక్కడకు వచ్చే పర్యాటకులు కాటేజీలలో విడిదిచేసి బోటింగ్, తీగల వంతెనల పై విహరిస్తూ ప్రకృతిని ఆస్వాదిస్తారు. అయితే వ్యవసాయ అవసరాలకు మండుటెండలకు నీటి మట్టం అమాంతం పడిపోయింది. దీంతో బోట్లు తిరిగే పరిస్థితి లేకపోవడంతో మంగళవారం నుంచి వాటికి లంగరేసి ఒడ్డుకే నిలిపివేశారు. చెరువులోని రెండవ ఐలాండ్‌తోపాటు మూడవ ఐలాండ్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో సుందరీకరించారు. దీంతో లక్నవరం టూరిస్టులను మరింత ఆకర్శించింది. ఈ ఐలాండ్‌లకు బోట్ల ద్వారానే చేరుకోవాల్సి ఉంటుంది. ఇప్పుడు బోట్లు నడిచే పరిస్థితి లేకపోవడంతో పర్యాటకంపై దెబ్బపడనుంది. పర్యాటకులెవ్వరూ రాకుంటే టూరిజం శాఖకు నష్టమే. వేసవి సెలవుల్లో లక్నవరం వచ్చి ఛిల్ అవుదామనుకున్న వారికి నిరాశ ఎదురవ్వనుంది. మే నెలలో ఉష్ణోగ్రతలు పెరగనుండగా చెరువు మైదానంలా మారనుంది. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం అటవీప్రాంతంలో కురిసే వర్షాలు, వరదలే లక్నవరానికి ఆధారం. వర్షాకాలం ఆరంభానికి ఇంకో నెలన్నర సమయం ఉండగా అప్పటిదాకా నీరు వచ్చే పరిస్థితి లేదు. గోదావరి జలాలతో 365రోజులు జలకలను సంతరింపజేసే ప్రక్రియలో భాగంగా చేపట్టిన రామప్ప-లక్నవరం గ్రావిటీ కెనాల్‌కు భూసేకరణ గండం వెంటాడుతోంది. ఈపరిణామాల నేపథ్యంలో లక్నవరం అడుగంటిపోవడం పర్యాటకులను నిరాశకు గురిచేస్తోంది.



లక్నవరం చెరువులో నిలిచిన బోట్లు

రారెత్తిస్తున్న ఎండలు

- ఉమ్మడిజిల్లాలో 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- ములుగు జిల్లాలో అత్యధికంగా 41.4డిగ్రీలు

హనుమకొండ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంగళవారం 40డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా ములుగు జిల్లా కన్నాయిగూడెంలో 41.4డిగ్రీలు, మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం ఉప్పరగూడెంలో 41.3డిగ్రీలు, జనగామ జిల్లా వావిలాలలో 40.7డిగ్రీలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం పెద్దంపేటలో 40.6డిగ్రీలు, హనుమకొండ జిల్లా కాజీపేటలో 40.5డిగ్రీలు నమోదవగా.. వరంగల్ జిల్లా మంగళవారిపేటలో మాత్రం 38.6డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది.



ఎండ నుంచి రక్షణగా తలకు చిన్న గొడుగును ధరించి ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలు వద్ద డ్యూటీ చేస్తున్న సెక్యూరిటీ గార్డు

పేదల సంక్షేమమే
ప్రభుత్వ లక్ష్యం

కరీమాబాద్, ఏప్రిల్29,(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమని, ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు అన్ని రకాల సంక్షేమ పథకాలను అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం వరంగల్ ఉర్సుగుట్ట వద్ద ఓ ఫంక్షన్‌హాల్‌లో వరంగల్, ఖిలావరంగల్ మండలాలకు చెందిన రైతులకు రాష్ట్ర ప్రభు త్వం నూతనంగా అమల్లోకి తెచ్చిన భూ భారతి చట్టం-2025పై అవగాహన సదస్సు నిర్వహించారు. పొంగులేటితో పాటు మంత్రి కొండా సురేఖ, కలెక్టర్ సత్యశారద, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, గ్రేటర్ వరంగల్ కమిషనర్ అశ్విని తానజీ వాఖడే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అమలు చేసిన ధరణి పోర్టల్ రాష్ట్ర రైతాంగాన్ని ఆగం చేసిందని, వేల మంది రైతులు, సామన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. వారి సమస్యలను అధిగమించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. భూ భారతిని అమలు చేసేందుకు తొలుత నాలుగు మండాలలను ఎంపిక చేశామని, ఈ మండలాల్లో అధికారులు పర్యటించి రైతుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారని అన్నారు. అనంతరం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2 నుంచి అన్ని జిల్లాల్లో అమలు చేస్తామన్నారు. ప్రతీ గ్రామానికి అధికారులే వస్తారని, ఒక్కరూపాయి ఖర్చులేకుండా భూ సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు.



సిరికొండ ఐలయ్య ఇంట్లో భోజనం చేస్తున్న మంత్రులు, మేయర్, కలెక్టర్

- తెలంగాణపై కేసీఆర్‌ది కపట ప్రేమ
- ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు
- రాష్ట్ర రైతులను ఆగం చేసిన ధరణి
- 'భూ భారతి'తో సమస్యలన్నీ పరిష్కారం
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- వరంగల్ ఉర్సుగుట్ట వద్ద అవగాహన సదస్సు

తెలంగాణపై కేసీఆర్ కపట ప్రేమ చూపిస్తున్నారని మంత్రి పొంగులేటి విమర్శించారు. ఇటీవల ఓ సభలో తన మనసుకు బాధ కలుగుతోందని అన్నారని.. బహుశా కేసీఆర్‌తో పాటు అతడి కుటుంబ సభ్యుల పదవి పోయినందుకు బాధ కలుగుతుందేమోనని అని ఎద్దేవా చేశారు. పది సంవత్సరాల కాలంలో మీరు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ఆత్మ విమర్శ చేసుకోవాలని, కేవలం 9నెలల్లోనే తాము 57వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. ఇచ్చిన హామీలను ఆలస్యంగానైనా నెరవేరుస్తామని, మీలాగా ధనిక రాష్ట్రాన్ని దోచుకొని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చడం లేదని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యంలో మొదటి విడతలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు.

సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం..

అవగాహన సదస్సు అనంతరం మంత్రులు పొంగులేని శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, కలెక్టర్ సత్యశారద, మేయర్ గుండు సుధారాణి 32వ డివిజన్ బీఆర్‌నగర్ కాలనీలో సిరికొండ ఐలయ్య ఇంట్లో భోజనం చేశారు. అనంతరం వారిని అన్నదాత సుఖీభవ అంటూ శాలువాతో సత్కరించారు.

ఫ్లెక్సీలపై కార్యకర్తలు, నాయకుల్లో చర్చ..

ప్రభుత్వ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, అదే విధంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఫొటోలు లేకపోవడంతో కాంగ్రెస్ నాయకుల మధ్య విభేదాలు మరోసారి బయటపడ్డాయి. ఫ్లెక్సీలో మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, తీన్మార్ మల్లన్న ఫొటోలు ఉన్నపుడు వరంగల్ జిల్లా ప్రామాణికంగా తీసుకుంటే దొంతి మాధవరెడ్డి ఫొటో కూడా ఉండాలని కాంగ్రెస్ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా వరంగల్, ఖిలా వరంగల్ మండలాలతో సంబంధం లేని ఎమ్మెల్యే నాగరాజు, ప్రకాష్‌రెడ్డి ఫొటోలు పెట్టడంపై చర్చ జరుగుతోంది.

‘స్లాట్’ సొమ్ము మాటేంటి?

(5వ పేజీ తరువాయి)

చెల్లించాలని గతేడాది డిసెంబరు 13న సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించినప్పటికీ నేటికి ఆ సొమ్మును తిరిగి చెల్లించే ఏర్పాటు జరగలేదు.

అక్షరం తప్పుపడినా!

ధరణి పోర్టల్‌లో ఫీజు చెల్లించిన తర్వాతే స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో ఒక్క అక్షరం తప్పుపోయినా సరిదిద్దే అవకాశం లేకుండా పోయింది. దీంతో కట్టిన ఫీజు ధరణి హుండీలో వేసినట్లయింది. సొమ్ము ఏ ఖాతాల్లోకి వెళ్లింది? ఎవరిని అడగాలి? తిరిగి ఏ అధికారి చెల్లిస్తాడు? రీఫండ్ డబ్బులు చెక్కుల రూపంలో ఇస్తారా? అలా చేస్తే దరఖాస్తుదారుడి నుంచి బ్యాంకు ఖాతా వివరాలు తీసుకునేది ఎవరు? ఎవరికి ఇవ్వాలి? ఇవన్నీ ఎవరూ తీర్చలేని సందేహాలుగా మిగిలిపోయాయి. తహసీల్దార్ నుంచి కలెక్టర్ వరకు మాకు తెలియదు అనే సమాధానమే వస్తోంది.

సొమ్ము మాయం

ధరణి పోర్టల్ రాకకు ముందు వ్యవస్థలో ఏదైనా పొరపాటుగా టైప్ చేస్తే సవరించుకునే అవకాశం ఉండేది. కానీ ధరణి పోర్టల్‌లో ఆ అవకాశం ఇవ్వలేదు. మీ సేవా కేంద్రం నిర్వాహకులు లేదా దరఖాస్తుదారుడు సొంతంగా స్లాట్ బుక్ చేసుకునేటప్పుడు పొరపాట్లు సహజం. ఒక్క చిన్న తప్పు చేసినా స్లాట్ కోసం చెల్లించిన ఫీజు మొత్తం తిరిగి వచ్చే అవకాశం లేకుండా పోయింది. మీ సేవా కేంద్రాల నిర్వాహకులు కూడా నష్టపోయిన ఉదంతాలున్నాయి. పలువురు నిర్వాహకులు తమ దగ్గరకు వచ్చిన రైతుల స్లాట్లను బుక్ చేసి డబ్బులు తర్వాత తీసుకోవచ్చని తానే ముందుగా డబ్బులు చెల్లించారు. ఆ తర్వాత వివిధ కారణాల వల్ల వాటిని రద్దు చేయాల్సి వచ్చింది. అయితే చెల్లించిన సొమ్ము ఇచ్చేందుకు రైతులు నిరాకరించడంతో తన ఖాతా నుంచి చెల్లించిన సొమ్ము ధరణి పోర్టల్‌లో ఇరుక్కు పోయింది. అధికారులేమో తమకు తెలియదంటున్నారు. కలెక్టర్ కార్యాలయంలో విచారించినా ఫలితం లేకుండా పోయింది. అలా ఇరుక్కుపోయిన సొమ్ము ఇప్పటి వరకు రాలేదు.

భూ భారతిలో అయినా మార్పు చేయాలి

సామాన్యులకు అనుకూలంగా రూపొందించిన భూభారతి చట్టం అమలు చేసేప్పుడైనా గతంలో ధరణిలో రద్దయిన స్లాట్ల సొమ్ము తిరిగి చెల్లించే అవకాశం కల్పించాలని బాధితులు వేడుకుంటున్నారు. ఇప్పటిలా కాకుండా ఇక నుంచి స్లాట్ బుకింగ్ రద్దు చేసుకుంటే ఫీజు వాపసు చేసే వెసులుబాటును కల్పించాలని కోరుతున్నారు. తప్పొప్పులను సవరిం చు కునేందుకు అవకాశం కల్పించాలని అభ్యర్థిస్తున్నారు.

ఉదారత చాటుకున్న మంత్రి పొంగులేటి

పేద బాలిక చదువుకు అయ్యే ఖర్చు భరిస్తానని హామీ

కరీమాబాద్, ఏప్రిల్29 (ఆంధ్రజ్యోతి): మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. మంగళవారం వరంగల్‌లో భూ భారతి చట్టం అవగాహన సదస్సు నిర్వహిస్తున్న వేదిక వద్ద ఓ వృద్ధురాలు కాగితం చేతిలో పట్టుకొని దీనస్థితిలో తన కోసం వేచి ఉన్నట్లుగా గమనించిన మంత్రి ఆమెను వేదిక మీదకు పిలిచి సమస్య ఏంటని అడిగారు. తన పేరు వేల్పుల ఉర్మిళ అని, శంభునిపేటకు చెందిన తన మనవరాలు వేల్పుల నితిని చదివించేందుకు తనకు స్థోమత లేదని, గొడవల కారణంగా బాలిక తల్లిదండ్రులు వేరువేరుగా ఉంటున్నారని వివరించింది. వెంటనే స్పందించిన మంత్రి ఆ బాలిక చదువుకోడానికి అయ్యే వ్యయాన్ని భరిస్తానని ప్రకటించారు.

ఎయిర్‌పోర్టులో మంత్రికి ఘన స్వాగతం..

మామునూరు: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాద్ నుంచి నేరుగా హెలికాప్టర్‌లో మామునూరు విమానాశ్రయానికి చేరుకున్నారు. కలెక్టర్ డాక్టర్ సత్యశారద, మేయర్ గుండు సుధారాణి ఆయనకు స్వాగతం పలికారు. వారితో పాటు మునిసిపల్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు, కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, మీసాల ప్రకాష్, ఇతర అధికారులు, నాయకులు ఉన్నారు.

చేనేత కార్పెట్ బహూకరణ..


వరంగల్ టౌన్: వరంగల్ కొత్తవాడకు చెందిన టీపీసీసీ నేత, రాష్ట్ర చేనేత విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు మంత్రి పొంగేలేటి శ్రీనివాస్‌రెడ్డికి చేనేత కార్పెట్ బహూకరించి నూలు దండ వేసి సత్కరించారు. ఇటీవల చేనేత బకాయిలు రద్దు చేసి త్రిఫ్ట్ పథకాన్ని పునఃప్రారంభించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



వృద్ధురాలిని పక్కన కూర్చోబెట్టుకుని గోడు వింటున్న పొంగులేటి

యాప్‌తో.. సేఫ్..

- 'ఎల్‌సీ'ని అందుబాటులోకి తెచ్చిన విద్యుత్‌శాఖ
- మరమ్మతుల సమయంలో ప్రమాదాలకిక చెక్
- యాప్ వినియోగంపై లైన్‌మెన్, సబ్‌స్టేషన్ ఆపరేటర్లకు శిక్షణ



యాప్‌లో ఎల్సీ తీసుకునే పద్ధతి

రాంనగర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : రోజురోజుకు టీజీ ఎన్పీడీసీఎల్ ఆఫ్‌లైన్‌కు స్వస్తి పలుకుతూ ఆన్‌లైన్‌లోనే కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఇప్పటికే చాలా పనులను ఆన్‌లైన్‌లో కొనసాగిస్తుండగా కొత్తగా ఎల్సీ (లైన్‌క్లియర్) యాప్ తీసుకొచ్చి విద్యుత్ ప్రమాదాలను అరికట్టే ప్రయత్నం చేస్తోంది. ఎల్సీ తీసుకొని విద్యుత్‌పోల్స్‌పై మరమ్మతులు చేస్తున్న క్రమంలో విద్యుత్ సరఫరా జరిగి విద్యుత్ ఉద్యోగాలు మరణించిన ఘటనలు చాలానే ఉన్నాయి అటువంటి తప్పిదాలు జరగకుండా ఉండటంతో పాటు అంతరాయాలను సైతం తగ్గించేందుకు వీలుగా టీజీ ఎన్పీడీసీఎల్ ఎల్సీ యాప్‌లో అందుబాటులో తీసుకొచ్చి క్షేత్రస్థాయిలో అమలు చేసే పనిలో నిమగ్నమయ్యారు.

సిబ్బందికి శిక్షణ

ఏడీఈ నుంచి లైన్‌మెన్ వరకు ఎల్సీ తీసుకోవడంలో కీలకంగా పని చేయనున్నారు. గంట సమయం దాటితే ఎల్సీ ఇవ్వాల్సిన బాధ్యత ఏడీఈకి అప్పగించారు. కాగా, యాప్ ఆపరేటింగ్ చేయాలంటే స్మార్ట్ ఫోన్ వినియోగించాలి పైగా టెక్నాలజీపై అవగహన ఉండటం తప్పనిసరి కాబట్టి ఆ దిశగా వివిధ సర్కిల్‌లో ఉండే టెక్నికల్ వింగ్ అధికారులు లైన్‌మెన్, సబ్‌స్టేషన్ ఆపరేటర్లకు యాప్ నిర్వహణపై అవగహన కల్పిస్తున్నారు. స్మార్ట్‌ఫోన్ ఉండి టెక్నాలజీపై అవగహన ఉన్న సిబ్బంది ఉన్న చోట ఇప్పటికే ఎల్సీ యాప్ వినియోగించి ఎల్సీ తీసుకుంటున్నారు. కొన్ని చోట్ల సబ్‌స్టేషన్ ఆపరేటర్లుగా రిటైర్డ్ ఉద్యోగులు ఉండటం, సాంకేతికతపై అసలే అవగహనలేని సిబ్బందిని ఎల్సీ అవసరం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా అయ్యే సబ్‌స్టేషన్‌ల వద్ద నియమించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలుస్తోంది.



సిబ్బందికి అవగహన కల్పిస్తున్న డీఈలు విజేందర్‌రెడ్డి, సాంబరెడ్డి (ఫైల్)

యాప్ 70 శాతం అమలవుతోంది..

- మధుసూదన్‌రావు, హనుమకొండ ఎస్ఈ

విద్యుత్ ప్రమాదాల నివారణతో పాటు అంతరాయాలను తగ్గించేందుకు ఎల్సీ యాప్‌ను ప్రవేశపెట్టారు. గతంలో ఆఫీస్‌కు వచ్చి కాగితంపై రాసిచ్చి అనుమతి తీసుకునేది. ఆ క్రమంలో మానవ తప్పిదాలతో ప్రమాదాలు జరిగిన సంఘటనలు అనేకం ఉన్నాయి. కానీ ఈ యాప్‌తో అధికారులకు తెలియకుం డా ఎల్సీ తీసుకునే అవకాశం ఉండదు. ప్రస్తుతం ఇది 70శాతం అమల్లో ఉండగా.. త్వరలోనే పూర్తిస్థాయిలో అమలుచేస్తాం.

యాప్ పనిచేస్తుందిలా..

- ఎల్సీ తీసుకోదల్చుకున్న లైన్‌మెన్ ఎల్సీ (లైన్‌క్లియర్) యాప్ ఓపెన్ చేసి ఏఫీడర్‌లో ఎల్సీ కావాలో సంబంధిత ఏ.ఈ కి విన్నవించుకుంటారు.
- లైన్‌మెన్ విన్నపాన్ని పరిశీలించిన ఏఈ ఎల్సీ ఇవ్వచ్చా లేదా ఆ ఫీడర్‌లో అత్యవసరాలు ఉన్నాయా? లేదా? అని పరిశీలించి ఒక నిర్ణయానికి వచ్చి ఎల్సీకి అనమతిస్తారు. ఇవ్వగానే లైన్‌మెన్‌తో పాటు సబ్‌స్టేషన్ ఆపరేటర్‌లో ఏ ఫీడర్‌లో ఎల్సీ ఇవ్వాలో సమాచారం వెళ్తుంది. ఆ ఫీడర్‌లో అత్యసవరాలుంటే నిరాకరించవచ్చు.
- ఎల్సీ ఇవ్వాల్సిన సమయంలో ఆపరేటర్ ఆజాగ్రత్తగా లేకుండా ఉండేందుకు తన పొరపాట్లను తెలిపేందుకు యాప్ సూచనలు చేస్తోంది. హెల్మెట్ పెట్టుకోవాలి, హ్యాండ్‌గ్లౌజ్ వేసుకోవాలని, ఎర్త్‌రాడ్ వేయాలని, ఏబీ స్విచ్ ఓపెన్ చేశారా? లేదా అని యాప్ గుర్తు చేస్తుంది.
- వీటన్నింటిని సబ్‌స్టేషన్ ఆపరేట్ ఫొటో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తే.. ఆ ఫొటోను లైన్‌మెన్ చూసుకొని ఫొటోలో కనిపిస్తున్న ఫీడర్, ఏబీ స్విచ్ ఓపెన్ చేశారా లేదా అని ధ్రువీకరించుకొని పనులకు ఉపక్రమిస్తాడు.
- పనిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను లైన్‌మెన్‌కు ఎప్పటికప్పుడు యాప్ గుర్తు చేస్తూ హెచ్చరిస్తుంటుంది. ఎక్కడైనా డబుల్ ఫీడింగ్ ఉందా, ఈ ఫీడర్‌కు వేరే ఫీడర్‌తో అనుసంధానం ఉందా.. అని తెలియజేస్తుంటుంది. పని చేస్తున్న క్రమంలో ఎంత మంది సిబ్బంది పనిలో ఉన్నారా అనేది పేర్లతో సైతం యాప్‌లో లైన్‌మెన్ పొందుపర్చాల్సి ఉంటుంది.
- లైన్‌మెన్ పని పూర్తికాగానే ఆ పనికి సంబంధించిన ఫొటో తీసి యాప్‌లో పొందుపరిచి ఎల్సీ రిటర్న్ చేయాలి. తద్వారా సబ్‌స్టేషన్ ఆపరేటర్‌కు ఎల్సీ రిటర్న్ చేయాలని ఆదేశాలు వెళ్తాయి. ఆపరేటర్ ఎల్సీ రిటర్న్ చేసే క్రమంలో ఎర్త్‌రాడ్ తీశారా? లేదా? ఏబీ స్విచ్ ఓపెన్ చేశారా? లేదా? అని యాప్ అడుగుతుంది. అందుకు అంగీకారం తెలిపిన అనంతరం విద్యుత్ యథావిధిగా సరఫరా అవుతుంది.

టీఎస్జీవోస్ పాఠశాల, విద్యాశాఖ అధ్యక్షుడిగా గణేష్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : టీఎస్జీవోస్ అనుబంధ విద్యాశాఖ విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఎం.గణేష్ ఎన్నికయ్యారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ సెంట్రల్ ఫోరం కార్యదర్శి ఎండి.ఫక్రుద్దీన్ అహ్మద్, టీఎస్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ నేతృత్వంలో ఎన్నికలు నిర్వహించి జిల్లా శాఖను ప్రకటించారు. జిల్లా కార్యదర్శిగా ముజహిద్ అలీ, అసోసియేట్ అధ్యక్షులుగా సీహెచ్.శ్రీనివాసరావు, ఎస్‌బి.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ఎండి.సమ్మద్, సహాయ కార్యదర్శిగా ఎం.రమేష్, కోశాధికారిగా ఎం.శ్రీకాంత్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, అశోక్, దిలీప్‌కుమార్, ప్రశాంత్, ఉస్మాన్, ఎం.రోహిత్, ఎస్.రంజిత్ పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ బాధ్యులు డీఈవో రవీందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు.

రాజీవ్ యువ వికాసం పరిశీలన

• జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో



నామాలపాడులో ఇళ్ల పనులను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్

బయ్యారం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన పరిశీలన ప్రక్రియ పారదర్శకంగా పూర్తిచేసి సమయానుగుణంగా బ్యాంకులకు వివరాలు సమర్పించాలని జిల్లా అదనపుకలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో మండల అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ నామాలపాడు గ్రామంలోనిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల బేస్‌మెంట్ పనులను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్ల సర్వే పనులకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. సర్వే బృందం త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, పరిశీలన ఎంత వరకు పూర్తయింది.. తదితర వివరాలు ఎంపీడీవో విజయలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీవో చంద్రమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందాలి

• ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు



కమిషనర్ రవీందర్ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు విధి నిర్వహణలో ఉన్న సమయంలో ప్రజల గుండెల్లో నిలిచే విధంగా సేవలందించి వారి మన్ననలను పొందాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. మహబూబాబాద్‌లో మునిసిపల్ కమిషనర్ నోముల రవీందర్ పదవీ విరమణ అభినందన సభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదని, పదవీ విరమణ కేవలం ఉద్యోగానికే తప్ప సామాజిక సేవకు కాదని చెప్పారు. రిటైర్‌మెంట్ అయిన ఉద్యోగులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం కమిషనర్ రవీందర్ దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, మార్నేని వెంకన్న, పోతురాజు, నిమ్మల శ్రీను, మార్నేని రఘు, శివ, మంగలంపల్లి కన్న, కర్పూరపు గోపి, మడత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో రిసోర్సు పర్సన్ల ఎంపిక

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోగా అర్హులైన వారిని రిసోర్సు పర్సన్‌లుగా ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించి రిసోర్సు పర్సన్‌లుగా ఎంపిక చేశామని చెప్పారు. ప్రాథమిక స్థాయి తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో తెలుగు-2, ఇంగ్లీష్-2, పరిసరాల విజ్ఞానం-2, గణితం-2 రిసోర్సు పర్సన్‌లుగా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఉర్దు మీడియంలో ఉర్దు-2, గణితం-1, పరిసరాల విజ్ఞానం-1, జిల్లా స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో గణితం-2, పరిసరాల విజ్ఞానం-2, ఇంగ్లీష్-2, గణితం-2, ఉన్నత పాఠశాల స్థాయి తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో తెలుగు-4, హిందీ-4, ఇంగ్లీష్-4,గణితం-4, ఫిజికల్ సైన్స్-4, బయోలాజికల్ సైన్స్-4, సాంఘీక శాస్త్రం-4, ఫిజికల్ ఎడ్యుకేషన్-4, స్పెషల్ ఎడ్యుకేషన్ ఉర్దు మీడియంలో ఉర్దు-2, గణితం-2, ఫిజికల్ సైన్స్-2, బయోలాజికల్ సైన్స్-2, సాంఘీక శాస్త్రం-2 రిసోర్సు పర్సన్‌లుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లా రిసోర్సుపర్సన్‌లుగా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు-4, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నలుగురిని ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ సబ్జెక్టుల వారీగా ఎంపికైన రిసోర్సు పర్సన్‌ల వివరాలను ఈ నెల 30న వెల్లడిస్తామని డీఈవో రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు.

గోశాల అవినీతిపరులపై కేసు నమోదు

తొర్రూరు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో 16ఏళ్ల కిందట గోవుల సంరక్షణ, పోషణ నిమిత్తం గో సంరక్షణ శాల ఏర్పాటు చేశామని, గత 12 ఏళ్ల పాటు గోశాలకు సంబంధించిన అకౌంట్స్, ఇతర వివరాలు తెలపకుండా గోశాలను నిర్వహించిన వ్యక్తులపై ఫిర్యాదు చేయగా పోలీసులు కేసులు నమోదు చేసినట్లు గోశాల వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి గుమ్మడవెల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తొర్రూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోశాలకు సంబంధించిన రశీదులు, డబ్బులు, మూల ధనం వివరాలు అడిగినా తెలపకపోవడంతో గత నెలలో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేశారని తెలిపారు. తాను గోశాల వివరాలు అడిగితే భౌతిక దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. గోశాలకు సంబంధించి 517 ఆవులను, సుమారు రూ.50 లక్షల సొమ్మును అక్రమంగా వాడుకున్నారని వాటి వివరాలు ఇప్పటి వరకు తెలియలేదన్నారు. పోలీసులు దర్యాప్తు చేపడితే విస్తుపోయే నిజాలు బయటకు వస్తాయన్నారు. పట్టణంలో కేవ్ సింగ్ అనే వ్యక్తి నందిని గోశాల పేరుతో రిజిస్టర్ చేయించి దానిపై డబ్బులు వసూలు చేసుకుని దాతలు అందించిన గోవులను, ఎద్దులను అమ్ముకున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా హిందువులను మోసగిస్తూ గోవులను విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ఎస్సై ఉపేందర్‌ను వివరణ కోరగా గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అన్నదాతకు సేవ చేయడం గర్వంగా ఉంది

» ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



మాధవాపురంలో ధాన్యం తూకం వేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : అన్నదాతకు సేవ చేయడం గర్వంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మహబూబాబాద్ మండలం మాధవాపురంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, నూకల రవి, రాజేందర్, అంజయ్య, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మహబూబాబాద్ జిల్లా కేంద్రం శివారు గాంధీపురంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో బూర్ల ప్రభాకర్‌గౌడ్, ఎడ్ల రమేష్, ఏవో తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఆలేరు చెరువుకట్ట పనులు పూర్తిచేయాలి

నెల్లికుదురు: ఆలేరు చెరువు కట్ట మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండంలోని ఆలేరు గ్రామంలో మంగళవారం చెరువుకట్ట పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. చెరువు మరమ్మతు పనులకు రూ.49 లక్షలు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు ఆలేరు, రావిరాల, రాజుల కొత్తపెల్లి చెరువు కట్టలు తెగిపోవడంతో రైతులకు భారీనష్టం జరిగిందన్నారు. సీఎం రేవంతర్‌రెడ్డి చెరువు కట్టలకు నిధులు విడుదల చేశారన్నారు. త్వరలో రావిరాల, రాజులకొత్తపెల్లి చెరువుకట్ట పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డీఈ రాందాస్, కాంగ్రెస్ నాయకులు గొల్లపెల్లి ప్రభాకర్‌గౌడ్, నాయిని సత్యపాల్‌రెడ్డి, కాసం లక్ష్మారెడ్డి, బాలాజీనాయక్ ఆకుతోట సతీష్, కాలేరు మల్లేశం కొరె శ్రీను, గౌస్, క్రిష్ణ, జిలుకర యాలాద్రి పాల్గొన్నారు.

దుర్గమ్మ పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే

కేసముద్రం: కేసముద్రం మండలం సప్పిడిగుట్టతండా దుర్గమ్మ తల్లి పండుగను మంగళవారం నిర్వహించగా ఎమ్మెల్యే మురళీనాయక్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, టీపీసీసీ సభ్యుడు గుగులోత్ దస్రూనాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, మండల నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల అవకతవకలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

బయ్యారం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో జరిగిన అవతవకలపై మంగళవారం వెంకట్రాపురం గ్రామానికి చెందిన పలువురు ఇళ్లు లేని నిరుపేదలు ప్రభాకర్, రాజేశ్, రాము, ఝాన్సీ, మంగమ్మ, పాపమ్మ, కలమ్మ తదితరులు ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసి ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాకుండా ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏకపక్షంగా లబ్ధిదారులను ఎంపిక చేసిన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. కొంత మంది కమిటీ సభ్యులు ఇళ్లు లేని అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయకుండా అనర్హులను లబ్ధిదారుల జాబితో చేర్చిన విషయాన్ని ఆయనకు వివరించినట్లు తెలిపారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే కనకయ్య అధికారులతో మాట్లాడి సర్వే చేయించి అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు చేపడుతానని హామీ ఇచ్చినట్లు బాధితులు పేర్కొన్నారు.

అంత్యక్రియలకు వచ్చి పాకాల ఏటిలో మునిగి రాంపురం వాసి మృతి



కనకయ్య (ఫైల్)

గార్ల, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం సమీపంలోని రాంపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు పాకాల ఏటిలో మునిగిపోయి మృతి చెందినట్లు ఎస్సై రియాజ్ పాషా తెలిపారు. మండలంలోని రాంపురంకు చెందిన గుండ్లపల్లి కనకయ్య (65) అదే గ్రామంలో బంధువు సిరిమర్తి అప్పయ్య చనిపోగా దహన సంస్కారాల కోసం హైదరాబాద్ నుంచి వచ్చాడు. దహన సంస్కారాల అనంతరం బంధువులతో కలిసి స్నానానికి పాకాల ఏటికి వెళ్లాడు. కనకయ్యకు ఈత రాక పోవడంలో చెక్ డ్యాంలో ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందాడు. బంధువులు ఎవరూ గమనించక పోవడంతో మంగళవారం నీటిపై తేలడంతో శవాన్ని బయటకు తీసినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాగా, తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రియాజ్ పాషా తెలిపారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

నెల్లికుదురు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో 2009-10 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు సమ్మేళనాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అప్పటి గురువులను శాలువాలతో సత్కరించారు. పూర్వపు జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆప్యాయత అనురాగాలను పంచుకున్నారు. సహపంక్తి భోజనం చేసి స్నేహభావాన్ని చాటుకున్నారు. పూర్వ విద్యార్థులు, గురువులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లభు



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డిని మహబూబాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పార్టీ సంస్థాగత విషయాలపై చర్చించినట్లు చెప్పారు. అందులో పూర్తి స్థాయి జిల్లా కమిటీ, మండల కమిటీలను పూర్తి చేయాలని కోరినట్లు చెప్పారు. మహబూబాబాద్ జిల్లా అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు. మానుకోట జిల్లా మీదుగా విజయవాడ-నాగపూర్ కారిడార్ గ్రీన్ ఫీల్డ్ హైవేలో కేసముద్రం మండలం కోరుకొండపల్లి వద్ద ఎగ్జిట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్‌గౌడ్, సతీష్ పాల్గొన్నారు.

రజతోత్సవ సభ విజయవంతంతో కాంగ్రెస్‌లో వణుకు

• మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న బానోత్ శంకర్‌నాయక్

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతంతో కాంగ్రెస్ పార్టీ నేతల్లో వణుకు పుట్టిందని మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మహబూబాబాద్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రజతోత్సవ సభకు భారీగా జనం తరలి రావడంతో కాంగ్రెస్ నేతల మతిభ్రమించి బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దని చెప్పారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, వారికి చిత్తశుద్ధి ఉంటే హామీలను అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వాడవాడల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి బీఆర్ఎస్ రజతోత్సవ సభలో పాల్గొని విజయవంతం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు, నేతలు, పార్టీ అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఎమ్డీ.ఫరీద్, లూనావత్ అశోక్‌నాయక్, పరిపాటి వెంకట్‌రెడ్డి, గోగుల రాజు, వెంకట్‌రెడ్డి, నర్సింగం వెంకన్న, బూర్ల ప్రభాకర్, కత్తుల ఎలేందర్, షర్ఫుద్దీన్, నలమాస సాయి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు వేసవి సెలవులు ప్రకటించాలి

• సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, మినీ అంగన్‌వాడీ టీచర్లకు మే నెలంతా వేసవి సెలవులు ప్రకటించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు మేలో సెలవులు ప్రకటించాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు విన్నవించుకోవడానికి వెళ్తున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంపూర్ణ, స్నేహ బిందులతో పాటు వివిధ మండలాల అంగన్‌వాడీలను మంగళవారం పోలీసులు అరెస్టు చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ.... అంగన్‌వాడీలు తమ సమస్యలను మంత్రికి విన్నవించుకోవడానికి వెళ్తుంటే అరెస్టులు చేయడం అప్రజాస్వామికమన్నారు. కర్నాటక, ఒడిశా రాష్ట్రాల్లో ప్రకటించిన విధంగా తెలంగాణలో మే నెలలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు సెలవులు ప్రకటించాలని కోరారు. కాగా అంగన్‌వాడీల అక్రమ అరెస్టులను సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, కోశాధికారి సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న ఖండించారు.

గుండెపోటుతో ఏఎస్సై మృతి



హన్మంతు (ఫైల్)

మరిపెడ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): మరిపెడ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న హన్మంతునాయక్ (58) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఖమ్మం జిల్లా బల్లెపల్లిలో నివాసం ఉంటున్న హన్మంతునాయక్ రోజులానే విధులకు హాజరయ్యేందుకు మరిపెడకు వస్తున్నాడు. ఈ క్రమంలో గుండెపోటుకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. ఆయనకు భార్య, కూతురు ఉన్నారు. కాగా, కూతురుకు వివాహమైంది. ఆయన అంత్యక్రియలు స్వగ్రామమైన గార్ల మండలం మద్రిగూడెంలో జరగనున్నాయి. మరిపెడ పీఎస్‌కు వచ్చేవారితో ఆత్మీయంగా పలకరించే ఏఎస్సై హన్మంతునాయక్ అకాల మరణం మండల ప్రజలను కలిచివేసింది.

ఆత్మ పీడీగా విజయనిర్మల

మహబూబాబాద్ అగ్రికల్చర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) ప్రాజెక్టు డైరెక్టర్‌గా పదోన్నతిపై వరంగల్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి ఎం.రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆమె మహబూబాబాద్ జిల్లా వ్యవసాయాధికారిగా కొనసాగాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

బాల్యవివాహాలను అరికట్టాలి

నెల్లికుదురు, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): గ్రామస్థులు బాల్యవివాహాలను అరికట్టాని సీడీపీవో కమలాదేవి అన్నారు. మండలంలోని రాజులకొత్తపెల్లిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం బాల్యవివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18ఏళ్ల లోపు బాలికలకు వివాహం చేయరాదన్నారు. బాలికలకు 21, మగవారికి 25 ఏళ్లకు వివాహం చేయాలన్నారు. బాలికల చదువును మధ్యలో ఆపివేసి వివాహాలు చేయవద్దన్నారు. ఆడ మగ బేధం లేకుండా పెంచాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మల్లేశ్వరి, పంచాయతీకార్యదర్శి యాకూబ్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల అరెస్టు

డోర్నకల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : అంగన్‌వాడీ టీచర్లకు వేసవి సెలవులు ప్రకటించాలని కోరుతూ.. రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు వినతిపత్రం అందించేందుకు తరలివెళ్తారన్న సమాచారంతో అంగన్‌వాడీ టీచర్లను పోలీసులు మంగళవారం ముందస్తుగా అరెస్టు చేశారు. కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లోని అంగన్‌వాడీ సెంటర్లకు అక్కడి ప్రభుత్వాలు వేసవి సెలవులు ప్రకటించారని, ఆ విషయం తమ యూనియన్ ద్వారా మంత్రి సీతక్కను కలిసి విన్నవించేందుకు వెళ్తున్న క్రమంలోనే అంగన్‌వాడీ టీచర్లను అరెస్టు చేశారని సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం ఆరోపించారు. వారి డిమాండ్లను నెరవేర్చే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని అన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

పెద్దవంగర, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి):కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం ఎస్‌బీఐ, పీఎం జేజేబీవై, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలను వినియోగించుకోవాలని పెద్దవంగర ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ తోట ప్రవీణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన శ్రీరాం సోమన్న (24) ఇటీవల ప్రమాదశాత్తు కరెంట్ షాక్‌తో మృతి చెందాడు. మృతి చెందిన సోమన్న ఎస్‌బీఐ మినీ బ్యాంకులో పీఎంఎస్‌బీఐలో రూ20తో ప్రమాద బీమాను చేశారు. బ్యాంకు నుంచి మంజూరైన ప్రమాద బీమా రూ.2లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ప్రతీ ఖాతాదారుడు బీమా చేయించుకోవాలన్నారు. ఎస్‌బీఐ బ్యాంకు అందిస్తున్న సేవలను ఖాతాదారులు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకుసిబ్బంది యుగేందర్, వీరన్న, గోపి, మహేందర్ వెంకటేష్, సతీష్, మినీ బ్యాంకు ఆపరేటర్ రాంమూర్తి పాల్గొన్నారు.

హత్య కేసులో ఒకరి రిమాండ్

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని గుమ్ముడూరుకు చెందిన ఓ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ మంగళవారం తెలిపారు. గుమ్ముడూరుకు చెందిన ఎస్‌కె.సైదులు 2010లో భార్యను హత్య చేసిన కేసులో మానుకోట సబ్ కోర్టు అతనికి 2013లో నాలుగు సంవత్సరాలు శిక్ష విధించగా అదే కేసును మహబూబాబాద్ జిల్లా కోర్టులో అప్పీల్ చేసుకున్నాడు. గత సంవత్సరం నుంచి జిల్లా కోర్టుకు కేసు సమయంలో హాజరుకాకపోవడంతో జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ అరెస్టు వారెంట్ జారీ చేశారు. దీంతో సైదులును అదుపులోకి తీసుకుని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎదుట కోర్టు హెడ్‌కానిస్టేబుల్ సంపత్‌రెడ్డి హాజరుపరచగా రిమాండ్ విధించడంతో మహబూబాబాద్ సబ్‌జైలుకు తరలించారు.

వడదెబ్బతో రైతు మృతి



రంగ్యా (ఫైల్)

బయ్యారం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : ఎండల తీవ్రత నేపథ్యంలో ఓ రైతు వడదెబ్బకు గురై మృతి చెందాడు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కస్తూరీనగరం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన ప్రకారం... కస్తూరీనగరం గ్రామానికి చెందిన కేలోత్ రంగ్యా(52) తనకున్న 4 ఎకరాల భూమిలో మిర్చి, మొక్కజొన్న పంటలు సాగు చేశాడు. అనంతరం మరో పంటకు భూమిని సిద్ధం చేసేందుకు రెండు రోజులుగా చదును పనులు చేపడుతున్నాడు. ఈ క్రమంలోనే మంగళవారం చేను నుంచి ఇంటికి వచ్చిన రంగ్యా వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు రంగ్యాను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నిస్తుండగా మృతి చెందాడు. మృతుడికి భార్య బుజ్జి, ముగ్గురు పిల్లలున్నారు. కాగా, వడదెబ్బతో మృతి చెందిన రైతు రంగ్యా కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని పలు పార్టీల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా మధు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పట్ల మధును నియమించినట్లు సంఘం రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు మంగళవారం తెలిపారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈ నెల 25, 26 తేదీల్లో జరిగిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలో మానుకోట జిల్లా చిన్నగూడూరు మండలం గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన మధును ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

కొత్తగూడ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీలను అంతం చేసి ఆ ప్రాంతంలోని సహజ వనరులను దోచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను చేపట్టిందని, వెంటనే నిలిపివేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కుంజ నర్సింగరావు డిమాండ్ చేశారు. కొత్తగూడలో నిర్వహించిన సమావేశంలో నర్సింగరావు మాట్లాడుతూ కర్రెగుట్టల నుంచి సాయుధ బలగాలను వెనుక్కు రప్పించేందుకు హక్కుల సంఘాలు, బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిద్దబోయిన నగేష్, మల్లెల సురేష్, ప్రశాంత్, సారంగపాణి, రమేష్ పాల్గొన్నారు.

కార్మిక హక్కుల రద్దుకు మోదీ కుట్ర

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : ప్రధాని మోదీ సర్కార్ తీసుకువచ్చిన కార్మిక లేబర్ కోడ్స్ వల్ల సర్వహక్కులు కార్మిక వర్గం కోల్పోయే కుట్రలు చేస్తున్నారని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ యూనియన్ (టీయూసీఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మేడే ఉత్సవాల్లో భాగంగా మునిసిపల్ కార్మికులతో ఆయన మాట్లాడారు. బడా కార్పొరేట్ కంపెనీల అధిక లాభాల కోసం దేశంలోని కోట్లాది మంది కార్మిక వర్గానికి రక్షణ కవచాలుగా ఉన్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ లేబర్ కోడ్స్ మోదీ సర్కార్ తీసుకువచ్చిందని, దీంతో కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదముందన్నారు. దేశ వ్యాప్తంగా 40 కోట్ల మంది అసంఘటిత కార్మిక రంగం చాలీచాలని వేతనాలతో జీవిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో బోట్ల గౌతమ్, శ్రీను, వెంకన్న, యాకయ్య, లక్ష్మీ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

లంబాడీలను కించపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి

మరిపెడ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : లంబాడీల మాకుల ఆత్మ గౌరవ సదస్సుపై తప్పుడు సమాచారం ఇస్తూ మాజీ ఎంపీ సీతారాంనాయక్, కాస్నానాయక్, భవ్‌సింగ్ మహారాజ్, మార్యామ యాడి, లంబాడీలను రాజకీయ నాయకులతో కలిసి కించపరుస్తూ విలేకరుల సమావేశంలో మాట్లాడిన అధికారులు, పూజారులపై చర్యలు తీసుకోవాలని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని మాకుల తండాలో మార్యామయాడి గుడిలో లంబాడీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. హుండీలో వచ్చిన ఆభరణాల లెక్కలు అడిగినందుకు దాడికి ప్రయత్నించిన, గుడి చరిత్రను వక్రీకరించిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన మోర్చా నాయకుడు భూక్యా గోపినాయక్, పూజారుల సంఘం నాయకుడు రాజుసాద్, సేవాలాల్‌మహారాజ్ పూజారి ఠాగూర్, సీతారాంనాయక్, అర్జున్, సుమన్ నాయక్, ఉజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మించాలని రైతుల ఆందోళన

కురవి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : కురవి మండలం బేగావత్‌తండా వద్ద చేపడుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద బ్రిడ్జి నిర్మించాలని రైతులు ఆందోళన చేపట్టారు. స్థానిక తండా వాసుల వ్యవసాయ భూముల నుంచి వెళ్తున్న హైవే వద్ద మంగళవారం తండా వాసులు ముళ్లకంచెలు వేసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ... తమ వ్యవసాయ భూముల నుంచి గ్రీన్ ఫీల్డ్ హైవే వెళ్లడం వలన వ్యవసాయ భూముల వద్దకు వెళ్లాలంటే సుమారు 2 కిలోమీటర్ల దూరం పెరుగుతుందని పేర్కొన్నారు. హైవే చేపడుతున్న ప్రాంతంలో బ్రిడ్జి నిర్మించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కాంటా వేసి.. బియ్యం సరఫరా చేయాలి

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి) : ఎంఎల్ఎస్ పాయింట్లలో బియ్యం బస్తాలు కాంటాలు వేసి రేషన్ దుకాణాలకు సరఫరా చేయాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.యాదగిరి విజ్ఞప్తి చేశారు. సదరు డిమాండ్‌తో మహబూబాబాద్ కలెక్టరేట్ ఎదుట మంగళవారం ఆందోళనచేపట్టి సివిల్ సప్లయిస్ శాఖ జిల్లా కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ... ఎంఎల్ఎస్ పాయింట్లలో బియ్యం బస్తాలు కాంటాలు వేయకుండా రేషన్ షాపులకు సరఫరా చేస్తే తూకంలో ఒక్కో బస్తాలో రెండు నుంచి మూడు కిలోల వరకు బియ్యం తక్కువగా రావడంతో తమకు నష్టం వాటిల్లుతుందని చెప్పారు మండల అధ్యక్షుడు రాంచందర్, భిక్షంరెడ్డి, ఉపేందర్, వేణు, హచ్యానాయక్ పాల్గొన్నారు.

సదా మీ సేవలో

దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!



ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.

ఖమ్మం : బ్రాంచ్ మేనేజర్ ఖమ్మం

మహబూబాబాద్ (ఏ.సీ.ఓ) 9985432327

మహబూబాబాద్ (ఎస్.ఆర్) 9491825628

తొర్రూర్. (ఎస్.ఆర్) 8500585626

డిప్యూటి సర్క్యులేషన్ మేనేజర్, ఖమ్మం 9985411350